ప్రజాశక్తి
గుంటూరు

గురువారం
జనవరి - 4
2018
16 పేజీలు




ప్రకృతి వ్యవసాయంపై శిక్షణకు వచ్చి అనారోగ్యానికి గురైన మహిళా రైతులు

రబీ పంటల సాగు
52 శాతమే

- సాగు చేయాల్సింది - 5.50 లక్షల ఎకరాలు
- సాగైంది - 2.80 లక్షల ఎకరాలు
- సాగర్ నీటి విడుదలలో జాప్యం
- పెరిగిన శనగ విస్తీర్ణం
- తగ్గిన మినుము, పెసర, మిర్చి, ఇతర ఉద్యాన పంటల విస్తీర్ణం



ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో రబీ పంటల సాగు మందగమనంగా సాగుతోంది. 5.5 లక్షల ఎకరాల్లో రబీ పంటలు వేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు 2.80 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. ప్రధానంగా నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో వరి సాగుకు ప్రభుత్వం నీరు విడుదల చేయకపోవటంతో రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించారు. శనగ, మినుము, పెసర పంటలపై ఆసక్తి చూపారు. డెల్టాలో వరికోతలు పూర్తయిన తర్వాత రైతులు మొక్కజొన్న, మినుము పంటల సాగుకు సమాయత్తమయ్యారు. 1.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు 77 వేల ఎకరాల్లో సాగైంది. మెట్ట ప్రాంతంలో శనగ విస్తీర్ణం పెరిగింది. 38 వేల ఎకరాల్లో శనగ సాగవుతుందని భావించగా భావించగా 62 వేల ఎకరాల్లో శనగ సాగైంది. 1.30 లక్షల ఎకరాల్లో మినుము సాగవ్వాల్సి ఉన్నా 72వేల ఎకరాల్లోనే సాగైంది. 75 వేల ఎకరాల్లో పెసర సాగు చేయాల్సి ఉండగా 22 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. గత సీజన్‌లో మిర్చి ధరలు పతనంతో ఈ ఏడాది రబీలో మిర్చి సాగుకు రైతులు ఆసక్తి కనబరచలేదు. రబీలో 20 వేల ఎకరాల్లో మిర్చి సాగుకు అవకాశం ఉన్నా 4,200 ఎకరాల్లోనే సాగు చేస్తున్నారు. రబీలో విద్యుత్ మోటార్ల ద్వారా సాగునీరు సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో కేవలం 2,500 ఎకరాల్లోనే వరి సాగైంది. ఉద్యాన పంటలు 35 వేల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉన్నా వరకు 6 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. వేరుశనగ,

10లో

రైతు శిక్షణకు సుస్తి

ఫుడ్‌పాయిజన్‌తో 70 మందికి అస్వస్థత - వెనుదిరుగుతున్న రైతులు

ప్రజాశక్తి- గుంటూరు సిటీ ప్రతినిధి

పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం రైతు శిక్షణా కార్యక్రమానికి సుస్తి చేసింది. శిక్షణ కోసం వచ్చిన వారు అనారోగ్యం పాలవుతు న్నారు. కొంత మంది పరిస్థితి విషమించటంతో హుటాహుటిన అంబులెన్స్ ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజుల్లో దాదాపు 3,500 మంది ఆరోగ్య శిబిరాల బాట పట్టారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చును. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న బైబిల్



పరిస్థితిపై సమీక్షిస్తున్న జెసి-2 వెంకటేశ్వరరావు

మిషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ శిక్షణా కార్యక్రమం నాలుగో రోజు కొనసాగింది. శిక్షణ కోసం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. వాతావరణం మారటం, ఆహారం సరిపడకపోవటం వంటి పలు కారణాల వల్ల గత నాలుగు రోజుల్లో వేలాది మంది అనారోగ్యం

6లో

ఎన్నికల ప్రచార సభలే!

'జన్మభూమి'లో కొనసాగుతున్న నిలదీతలు - నిలువరిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఐదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామ సభలల్లో బుధవారం రెండో రోజు పలు చోట్ల నిరసనలు వ్యక్తం అయ్యాయి. ప్రజలు సమస్యల గురించి ప్రస్తావించగానే వారిని అడ్డుకునేందుకు టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారు. దీంతో సభల్లో ఘర్షణ వాతావరణం ఏర్పడుతోంది. మరోవైపు కొంత మంది ఎన్నికల ప్రచారానికి ఇప్పటి నుంచే శ్రీకారంచుట్టారు. చినకాకాని గ్రామంలో సభ రసాభాసగా మారింది. వివిధ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఇక్కడికి చేరుకున్న టిడిపి కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నంచేయగా వాగ్వివాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు జోక్యం చేసుకొని సభ జరిపేందుకు ప్రయత్నించారు. మాచర్ల పట్టణంలోని 4,5,6వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజలనుంచి స్పందన అంతంతమాత్రంగా ఉంది. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల్లో 4,5,6 వార్డులకు జన్మభూమి సభలు బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఛైర్‌పర్సన్ నెల్లూరు మంగమ్మ

6లో

రాజధాని స్థాయిలో అభివృద్ధి

జిల్లా కలెక్టర్ కోన శశిధర్

పొలిమేరల్లోకి నీరు

ఆందోళనలో మల్లవరం ప్రజలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మల్లవరం గ్రామానికి చేరువలో టైల్‌పాండ్ రిజర్వాయరు నీరు చేరుతోంది. టెయిల్‌పాండ్ ప్రాజెక్టులోకి పూర్తి స్థాయిలో వస్తుండడంతో గ్రామ పొలిమేరల్లోకి బుధవారం నీరొచ్చి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే పంట పొలాలు నీటి మునిగాయి. 1999 సెప్టెంబరులో ఇదే విధంగా నీరు రావడంతో రాత్రికిరాత్రే గ్రామాన్ని ఖాళీచేసి స్థానికులను జెట్టిపాలేనికి తరలించారు.

సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మించిన నాగార్జున సాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయరు నీటితో నిండింది. డ్యాం సామర్థ్యం 7.01 టిఎంసిలుకాగా బుధవారం సాయంత్రానికి 6.96 టిఎంసిలున్నట్లు ఎస్ఇ శేషారెడ్డి తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ ఉత్పత్తిని పూర్తిగా నిలిపేసినట్లు చెప్పారు. రూ.1050 కోట్లతో 20 క్రస్ట్ గేట్లతో ప్రాజెక్టును నిర్మించారు.

అవినీతి పరుల ఆటకట్టిస్తాం

జిల్లా అవినీతి నిరోధక శాఖ కార్యాలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఎసిబి డిజి ఆర్‌పి ఠాకూర్

ప్రజాశక్తి- గుంటూరు సిటీ ప్రతినిధి

అవినీతిని అంతమొందించాలంటే ప్రజల సహకారం తప్పనిసరి అని, వీరి సహకారం వల్లే 2017లో వందశాతం అవినీతి పరులకు శిక్షలు పడ్డాయని అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ ఆర్పీ ఠాకూర్ అన్నారు. నగరంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా అవినీతి నిరోధక శాఖ కార్యాలయాన్ని బుధవారం ఆర్పీ ఠాకూర్ సందర్శించారు. నిర్మాణం జరుగుతున్న తీరును జిల్లా ఎసిబి డిఎస్పీ దేవానంద్ శాంతోను అడిగి తెలిసుకున్నారు. అనంతరం ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా కార్యాలయ్నాన్ని రూ.1.75కోట్లతో నిర్మిస్తున్నారని, జిప్లస్2గా నిర్మిస్తున్నారన్నారు. వచ్చే ఆరు నెలల్లోగా రాష్ట్రంలో మిగిలిన కార్యాలయాలను కూడా సిద్ధం చేస్తామన్నారు. రాష్ట్ర విభజన తరువాత ప్రతి జిల్లాలో ఒక సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో తిరుపతి, వైజాగ్, ఏలూరు లలో కార్యాలయాలను ప్రారంభించామని, ఈ నెలలో నెల్లూరు, విజయనగరం జిల్లా కార్యాలయాలను ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది జూన్ కల్లా మిగిలిన జిల్లా కార్యాలయాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అవినీతిపరుల గురించి సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఠాకూర్ వెంట జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పి దేవానంద్ శాంతో, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లలతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న నరేంద్రవర్మ

తోటివారికి చేయూతివ్వాలి : నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

తోటివారికి సాయం అందించాలనే సేవా దృక్పథాన్ని అందరూ అలవర్చుకోవాలని వేగేశ ఫౌండేషన్ ఛైర్మన్, టిడిపి నాయకులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని మరుప్రోలువారిపాలెం (హనుమాన్ నగర్)లో మంగళవారం రాత్రి నిర్వహించిన ఎల్‌జిఎం అనాథాశ్రమం 15వ వార్షికోత్సవంతో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సేవాభావంతో ఆశ్రయం కల్పించటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాలు అందించిన మాదిరే ఆశ్రమ పిల్లలకూ సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. ముందుగా బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్‌పేటలో తుపాను రక్షిత భవన ఆవరణలో నూతన సంవత్సర వేడుకల్లో నరేంద్రవర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎల్‌జిఎం హోమ్ పాస్టర్ శామ్యూల్, ఎం.జీవరత్నం, బి.నాగరత్నమ్మ, అనిత, నాగరత్నం, దేవ యూత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వ్యాసరచనలో సెయింట్‌జాన్స్ విద్యార్థి ప్రథమం

ప్రజాశక్తి-తెనాలిటౌన్



నాగ అరవింద్‌ను అభినందిస్తున్న సూరజ్‌మోహన్

జాతీయ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సెయింట్‌జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ జె.సూరజ్‌మోహన్ విద్యార్థిని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమాచార కేంద్రం, భారత్, భూటాన్, శ్రీ రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గతేడాది ఆగస్టులో వ్యాసరచన పోటీలను నిర్వహించిందని, తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న విద్యార్థులు 'కంటికి కనిపించని దాన్ని హృదయం గుర్తిస్తుంది' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాల్లో పదోతరగతి చదువుతున్న కె.నాగఅరవింద్ తెలుగు విభాగంలో స్టేట్ ఫస్ట్ సాధించి, గోల్డ్‌మెడల్‌కు ఎంపికైనట్లు రామచంద్ర మిషన్ వ్యాసరచన సమన్వయకర్త సీహెచ్ రమాదేవి వెల్లడించినట్లు పేర్కొన్నారు. కొలకలూరులోని రామచంద్రమిషన్ కార్యాలయంలో త్వరలో నిర్వహించే కార్యక్రమంలో నాగఅరవింద్‌కు పతకంతోపాటు ప్రశంసాపత్రం అందిస్తారని చెప్పారు.

యాత్రికుడ్ని రక్షించిన పోలీసులు, జాలర్లు

ప్రజాశక్తి - బాపట్ల

తెలంగాణా రాష్ట్రం వనపర్తి జిల్లా నుండి సూర్యలంక బీచ్‌కు బుధవారం వచ్చిన పర్యాటకుల్లో ఓ యువకుడు అలల తాకిడికి గురవడంతో జాలర్లు రక్షించారు. పోలీసుల కథనం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా నుండి 60 మంది బుధవారం ఉదయం సూర్యలంక సముద్ర తీరానికి వచ్చారు. వారిలో సహదేవుడు అనే యువకుడు సముద్రపు అలల తాకిడికి కొట్టుకుపోయాడు. ఇది గమనించినవారు కేకలు వేయడంతో పోలీసులు, జాలర్లు స్పందించి యువకుడ్ని బయటకు లాక్కొచ్చారు. వెంటనే ఆటో ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. రక్షించిన వారిని ఎస్‌ఐ రవికృష్ణ అభినందించగా యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు.

వేదికను మారుస్తారా?

- పెదఇటికంపాడులో కొనసాగుతున్న పోలీస్‌పికెట్
- జన్మభూమి గ్రామ సభ నిర్వహణపై సందిగ్ధం

ప్రజాశక్తి-పొన్నూరు

మండల పరిధిలోని పెద ఇటికంపాడులో రెండు సామాజిక తరగతుల మధ్య వివాదం నేపథ్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈనెల 8వ తేదీన జన్మభూమి గ్రామసభ ఒక సామాజికతరగతికి చెందినవారి ప్రాంతంలో ఉన్న నేపథ్యంలో మరో సామాజిక తరగతివారు అక్కడికి వెళ్లడానికి సంశయిస్తున్నారు. ఈ క్రమంలో సభాస్థలిని మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఈనెల ఒకటో తేదీ తెల్లవారుజామున గ్రామంలోని రెండు సామాజికతరగతుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నా చాలామంది ఈ తీరు కొనసాగించటానికి సుముఖంగా లేరు. గొడవల నేపథ్యంలో గ్రామంలో ప్రశాంతత లేకపోవటంతో రోజుకూలి చేసుకుని బతికేవారు ఈ వాతావరణాన్ని జీర్ణించుకోలేపోతున్నారు. గ్రామంలోని ఇరు పక్షాలకు చెందిన పెద్దలు సైతం పోలీస్ కేసులు లేకుండా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రధాన రెండు రాజకీయ పార్టీలకు చెందినవారు గ్రామంలో తమ పట్టు నిలుపుకోవటానికి ఈ రెండు పక్షాల మధ్య అగ్గి రాజేస్తున్నారనే విమర్శలూ వినవస్తున్నాయి. ఒకటో తేదీ నాటి ఉద్రిక్తత వాతావరణం నేడు లేదని, మండలాధికారులు గ్రామంలో పర్యటించి ఇరు పక్షాలతో శాంతి కమిటీని ఏర్పాటు చేసి వారిమధ్య సుహృద్భావ వాతావరణం కల్పించాలని కోరుతున్నవారూ ఉన్నారు.

5వ విడత జన్మభూమి గ్రామ సభ 8వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించటానికి వేదిక ఖరారైంది. అయితే ఓ సామాజిక తరగతి అధికంగా ఉన్న ప్రాంతంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఉన్న కారణంగా మరో సామాజికతరగతి వారు అక్కడకు



నూతనంగా నిర్మించిన వంతెన

వెళ్లడానికి సుముఖంగా లేరు. వారు ఉర్దూ స్కూల్‌ను వేదిక చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ పోలింగ్ బూత్‌ను అక్కడే నిర్వహిస్తున్న నేపథ్యంలో అభ్యంతరమేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే, ఆ ప్రాంతంలో గ్రామసభ ఏర్పాటుచేస్తే తాము హాజరు కాబోమని మరో సామానికి తరగతి చెబుతోంది.

నూతన వంతెనే కారణమా?

పొన్నూరు పట్టణానికి, పెద ఇటికంపాడుకు మధ్య గతంలో చిన్న వంతెన ఉండేది. అయితే రూ.కోటికిపైగా నిధులతో చేపట్టిన వంతెన నిర్మాణం గతేడాది జూన్‌లో పూర్తయింది. ఇంకా ఆ వంతెనను అధికారికంగా ప్రారంభించకమునుపే గ్రామస్తులు వాడుకలోకి తెచ్చేవారు. ఈ వంతెన అందుబాటులోకి రావటంతో పట్టణానికి, గ్రామానికి మధ్య దూరం బాగా తగ్గిపోయింది. విద్యార్థినుల రాకపోకల్లో ఆకతాయిల వేధింపులు పెరిగాయని సోమవారం డిఎస్‌పి విచారణకు వచ్చిన సందర్భంలోనూ వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బ్రిడ్జి నుంచి పట్టణానికి వెళ్లే మార్గంలో రోడ్డుకి ఓ వైపున బస్సాలకొద్దీ మద్యం బాటిళ్లనూ పోలీసులు ఏరివేయించారు. విశాలమైన బ్రిడ్జి ఏర్పాటు కావటంతో బైకులపై ఇష్టానుసారంగా చక్కర్లు కొడుతున్నవారి సంఖ్య పెరిగిందనే ఆరోపణలు వినవస్తున్నాయి. రాత్రి సమయంలో నిర్మానుష్యంగా ఉన్న కారణంగా అసాంఘిక శక్తులు పొంచి ఉంటున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు వేసి లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రోడ్డు పొడవున్నా వీధి దీపాలు ఏర్పాటు చేస్తే రాత్రి సమయంలో చీకటి శక్తులకు అడ్డుకట్ట వేయొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అమ్మకు ప్రేమతో...

మమతల కోవెలైన 'వివేక'

ప్రజాశక్తి-పొన్నూరు



తల్లుల నుండి దీవెనలు పొందుతున్న చిన్నారులు

పట్టణంలోని వివేక ఫాస్టర్ స్కూల్ రొటీన్‌కు భిన్నంగా ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థులు మధ్యాహ్న భోజనం బాక్సులు తెరిచి తినడానికి సిద్ధమవుతున్న సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటన పాఠశాల వాతావరణాన్ని మార్చేసింది. 'వివేక' ప్రాంగణం మమతల కోవెలగా నిలిచింది.

బుధవారం వివేక ఫాస్టర్ స్కూల్ ఐబిటి క్యాంపస్‌లో 4వ తరగతి మొదలు 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల తల్లులను పాఠశాల యాజమాన్యం ఆహ్వానించింది. అమ్మ త్యాగాన్ని, ఔన్నత్యాన్ని, ప్రేమను ఎవ్వరూ వెలకట్టలేరని పాఠశాల డైరెక్టర్ యు.సుకుమార్‌బాబు విద్యార్థులకు చెప్పారు. ప్రతీ విద్యార్థి సమాజంలో స్త్రీలను, పెద్దలను గౌరవించాలని సూచించారు. అనంతరం, వెలకట్టలేని అమ్మ ప్రేమకు, చంద్రునికో నూలుపోగులా.. తోటి విద్యార్థుల మధ్య విద్యార్థులు తమ తల్లికి పాదాభిషేకం చేసి ప్రేమను చాటుకోవాలని చెప్పారు. ప్రతీ విద్యార్థీ తమ తల్లిని కుర్చీలో ఆశీనురాలను చేసి, పాదాభివందన చేశారు. అమ్మంటే.. అమ్మేకదా..! పేగు బంధం ఎక్కడికి పోతుంది! తమ బిడ్డలను ఆశీర్వదించిన అమ్మలు చిన్నారులను అక్కున చేర్చుకుని గోరు ముద్దలు తినిపించారు. దీంతో పాఠశాల వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, మమతల కోవెలగా నిలిచింది. కాలామంది కళ్లు చెమర్చాయి.

ఎల్ఐసి ఏజెంట్ సుబ్బారావుకు అరుదైన అవకాశం

ప్రజాశక్తి- బాపట్ల

భారతీయ జీవిత బీమా సంస్థలో రెండోసారి వరుసగా మిలియన్‌డాలర్ల రౌండ్ టేబుల్ సమావేశానికి అర్హత సాధించిన వ్యక్తిగా ఎల్ఐసి ఏజెంట్ పసుపులేటి సుబ్బారావు ప్రత్యేకతను సాధించారని ఎల్ఐసి బాపట్ల శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.రామకృష్ణయ్య చెప్పారు. ఈ మేరకు పసుపులేటి సుబ్బారావును బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో డిఒ ఎం.రవిశంకర్, పొన్నూరు శాఖ మేనేజర్ శివశ్రీ, దేవరపీంద్రకుమార్, గోపాల్, శాస్త్రి, హరిబాబు, బి.సాంబయ్య, చంద్రశేఖర్, వెంకటేశ్వర్రావు, అంకయ్య, జాన్‌వెస్లీ, శ్రీనివాసరావు, రవికిరణ్ పాల్గొన్నారు.



తెనాలిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం

ప్రజాశక్తి-తెనాలి

పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. మారీసుపేటలోని ఓవర్ బ్రిడ్జి కింద పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆయన ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ద్వారా ఆయనకు నిజమైన నివాలులర్పించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అందరివాడని పేర్కొంటూనే ఆర్యవైశ్యుల అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. పట్టణంలో ఆయా వార్డుల్లో పేద ఆర్యవైశ్యులకు ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల్లుగా చేర్చినట్లు

ఆవిష్కరించిన మంత్రి ఆనందబాబు



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనందబాబు, ఆలపాటి

తెలిపారు. దీనితో నిమిత్తం లేకుండా మరో 100 మందికి ఇళ్లు అందిస్తున్నామన్నారు. మూడో విడతలోనూ మరో 40, 50 మంది పేద ఆర్యవైశ్యులకు ఇళ్లు అందిస్తామన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జయంతి నటరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 75 శాతం ఆర్యవైశ్యులు పేదరికంలో ఉన్నారన్నారు. వారిని ఆదుకునేందుకు పావలా వడ్డీ రుణాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించేందుకు సిఎం సానుకూలత వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన అధ్యక్షులుగా కొత్తమాసు వెంకటమల్లికార్జున, ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణశెట్టి, కోశాధికారిగా తాతా శ్రీనివాసరావు, మరో 24 మంది సభ్యులతో చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, జెడ్పీటీసీ ఎ.జయలక్ష్మి, టిడిపి నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడే ఘరానా దొంగ అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి

ఇళ్లలో చోరీచేసే ఘరానా దొంగను అరెస్టు చేసి రూ.4 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లుగా డిఎస్‌పి జి.రామాంజనేయులు తెలిపారు. బుధవారం పట్టణ పోలీస్టేషన్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. షేక్ షాన్వాజ్ అనే నిందితున్ని గుంటూరు, మంగళగిరి పోలీసులు అరెస్టు చేసినట్లుగా తెలిపారు. నిందితుని వద్దనుండి రూ.లక్షా70 వేలు నగదు, 85 గ్రాముల బంగారం, 5 తులాలు వెండిపట్టీలు, 2 సెల్‌ఫోన్లు, ఒక బజాజ్ పల్సర్ మోటారుసైకిల్ స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. నిందితుడు షేక్ షాన్వాజ్ చిన్నతనం నుండి చెడు వ్యసనాలకు అలవాటుపడి డబ్బుల కోసం గతంలో ఇళ్లలో దొంగతనాలు చేసేవాడు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో అనేకసార్లు ఇంటి దొంగతనం చేసి జైలుకు వెళ్లాడు. గత సంవత్సరం నవంబరు 21వ తేదీన రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి విడుదలై అదే ఏడాది డిసెంబరు 18వ తేదీన విజయవాడ కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలోని



నిందితుని వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

రాణిగారితోటలో రాత్రివేళల్లో తలుపులు దగ్గరకు వేసిఉన్న ఒక ఇంటిలోకి వెళ్లి డబ్బులు, బంగారపు వస్తువులు దొంగిలించాడు. అదేవిధంగా గత నెల 28వ తేదీన మంగళగిరి పట్టణంలో ఒకేరోజు రెండు ఇళ్లలో బంగారం, డబ్బులు దొంగతనం చేశాడు. గత నెల 30వ తేదీన మంగళగిరి పట్టణంలో ఒక ఇంటి ముందు పార్కు చేసిన పల్సర్ మోటారు సైకిల్‌ను దొంగిలించాడు. జిల్లా ఎస్‌పి సిహెచ్.విజయరావు తరచుగా జరుగుతున్న పలు ఇంటి దొంగతనాల కేసుల్లో ఇచ్చిన ఆదేశాలమేరకు తాను సిసిఎస్ సిఐలు షేక్ అబ్దుల్ కరీమ్, టివి.రత్నస్వామి, వారి సిబ్బందితో గాలింపుచర్యలు చేపట్టగా తమకు అందిన సమాచారం మేరకు బుధవారం పోలకంపాడులోని నిందితుడు అత్తగారైన ఇట్టా దేవి ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. దొంగలించిన వస్తువులను స్వాధీన పరుచుకున్నట్లుగా తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభకనబరిచిన సిపిఎస్ సిఐలు షేక్ అబ్దుల్ కరీమ్, టివి.రత్నస్వామి, ఎస్ఐలు ఎం.సుబ్బారావు, షేక్ అబ్దుల్ అలీమ్, ఎఎస్ఐలు షేక్ సలీమ్, హెడ్ కానిస్టేబుల్స్ జిఎస్.రామారావు, వై.సాంబశివరావు, కానిస్టేబుల్ చాంద్‌బాషా, పి.శ్రీనివాసరావులను అభినందించారు. కాగా మంగళగిరి టౌన్ సిఐ బి.హరికృష్ణ, ఎస్ఐ జి.బాలకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ ఎ.సాంబశివరావు, కానిస్టేబుల్ కె.దాలినాయుడుకు ఎస్‌పి అభినందనలు తెలిపారు. రివార్డు కోసం సిఫార్సు చేసినట్లు డిఎస్‌పి చెప్పారు.



కొట్టుకు పోతున్న మృతదేహం

కుడి కాల్వలో మృతదేహం

ప్రజాశక్తి-ఈపూరు

నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ నీటిలో గుర్తు తెలియని యువకుని మ తదేహం బుధవారం మండలంలోని బొమ్మరాజుపల్లి బ్రిడ్జ్ వద్ద గ్రామస్తులు గురించారు. కాలువ నీటిలో కొట్టొకుపోతూ స్థానికులకు కనిపించింది. సుమారు వారం రోజుల కిందట మృతి చెంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 20 సంవత్సరాలు ఉండవచ్చని భావిస్తున్నారు. గత నెలలో కూడా గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం నీటిలో కోట్టుకుని రాగా దానిని ఈపూరు పోలీసులు ఖననం చేశారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-రాజుపాలెం

మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన ఏటుకూరి శ్రీధర్(32) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా చంద్రన్నబీమా పథకం కింద మంజూరైన రూ.5 వేలు నగదును మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబురావు మృతుని తండ్రి హనుమంతరావు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.శివశంకర్, గ్రామ టిడిపి అధ్యక్షులు బోడెంపూడి లక్ష్మీనారాయణ, భీమామిత్ర వాణి పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో 6 నెలల జైలు

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

చెల్లని చెక్ కేసులో నిందితునికి 6 నెలలు జైలు శిక్ష విధిస్తూ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి వెన్నెల బుధవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఎ.అరుణకుమారి బాలబాలాజి డైరీకి కొంత కాలంగా పాలుపోస్తూ ఉండేది. పాల బిల్లు నిమిత్తం అరుణకుమారికి రూ.6,79,454లు రావాల్సి ఉండగా డైరీ వారు రూ.5,19,454లను చెల్లించి మిగిలిన మొత్తము రూ.1,40, 000లకు డైరీ యజమాని కె.వెంకటేశ్వరరెడ్డి చెక్కును ఇచ్చారు. వసూలు నిమిత్తం అరుణకుమారి బ్యాంక్‌ను ఆశ్రయించగా వెంకటేశ్వరరెడ్డి ఇచ్చిన చెక్‌కు సరిపడా నగదు నిల్వ లేకపోవడంతో కోర్టును ఆశ్రయించింది. చెల్లని చెక్ కేసులో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యకిపై కేసు

ప్రజాశక్తి-రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని రేగుల మాన్యంనకు చెందిన మానుపాటి వెంకటకోటయ్య మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ. వై కోటేశ్వర్వరరావు బుధవారం తెలిపారు. అదే కాలనీకి చెందిన పలువురు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించటమేకాకుండా మహిళలను లైంగికంగా వేధింపులకు గురిచేస్తూ బెదిరిస్తు న్నారని పలువురు మహిళలు స్థానికి పోలీసు స్టేషనులో బుధ వారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కేసు దర్యాపు చేస్తున్నారు. వెంకటకోటయ్యపై గతంలో పలు కేసులున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వైర్లు కట్ చేశారంటూ ఫిర్యాదు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలో సున్నపు బట్టీల్లో కేబుల్ టీవి నిర్వహిస్తున్నా చల్లా గిరిబాబు తనకు సంభదించిన ఏరియాలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్స్‌ను తెంపివేశారని వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కావాలనే కొంత మంది ఇలా చేస్తున్నారని, వ్యాపారాన్ని నాశనం చేసేందుకు ఇలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏస్సై రవింద్ర బాబు తెలిపారు.



ఫిర్యాదు అందిస్తున్నా బాధితులు



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	53,328
మిర్చి ఎగుమతి	:	52,041
మిర్చి నిల్వ	:	4,701

మిర్చి ధరలు

	రూపాయలలో
334	1,600-8,800
నెం.5	3,000-8,000
273	5,200-8,600
341	2,000-9,500
సూపర్-10	---------------
నాన్ ఎసి	
తేజ	3,000-10,000
బడిగి	2,400-9,800
దేవనూరు డీలక్స్	5,000-9,600
తాలుకాయలు	1,000-5,000
ఎసి	
334	3,000- 8,300
నెం.5	3,800-8,800
273	5,000-7,100
341	4,000-9,000
సూపర్-10	6,300-6,400
తేజ	3,000-9,300
బడిగి	3,100-8,700
దేవనూరు డీలక్స్	4,500-9,000
తాలుకాయలు	1,500-5,200



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

పట్టణంలో ఆటో డ్రైవర్లకు డిఎస్పీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగివుండాలని అన్నారు. ఆటోలపై ఎలాంటి పిచ్చి రాతలు ఉండరాదని, ఖచ్చితంగా ఆటో నెంబర్లు ఉండాలని, పోలీస్ వారు ఇచ్చిన నెంబర్లు కూడా ఆటోలపై తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో 1వ పట్టణ సిఐ శివప్రసాద్, రెండవ పట్టణ సిఐ సురేంద్రబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమికి ఫిర్యాదుల వెల్లువ

నాదెండ్ల : తచిరుమామిళ్ళ గ్రామంలో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. రేషన్ కార్డుల కోసం 16 మంది, ఇళ్ల స్థలాల కోసం 80, పింఛన్ల కోసం 80 మంది, చందవరంలో రేషన్ కార్డుల కోసం 6 గురు, పింఛన్ల కోసం 37, ఇళ్ల స్థలాల కోసం ఒక్కరు దరఖాస్తు చేసుకున్నట్లు తహశీల్దార్ తెలిపారు. గతంలో కొన్ని సార్లు దరఖాస్తు చేసినప్పటికీ పింఛన్లు రాలేదని బాధితులు మరలా దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హేమాముని, తహశీల్దార్ మేడూరి శిరీష మాట్లాడారు. కార్యక్రమం అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించి చీర, సారే అందజేశారు. జన్మభూమి కార్యక్రమం వద్ద అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేకంగా న్యూట్రీషన్ ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు.



జన్మభూమిలో గర్భిణులకు సీమంతాలు



ఆర్టీసీ రిజర్వేషన్ సమాచారం

గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ నుండి గురువారం బయలుదేరే దూరప్రాంత బస్ సర్వీసులు, సీట్ల వివరాలను ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ కోసం ఫోన్ నెం.08632221573లో సంప్రదించాలని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 4.00 గంటలకు బయలుదేరే బెంగళూరు సూపర్‌లగ్జరి 33, రాత్రి 9.45 గంటల ఇంద్ర ఎసి 37, రాత్రి 10.15 గంటల ఇంద్ర ఎసి 36, రాత్రి 11 గంటల కెపిహెచ్‌బి గరుడ ఎసి 39, రాత్రి 10.50 అమరావతి ఎసి 0, 11.15 గంటలకు కెపిహెచ్‌బి ఎసి 41, రాత్రి 8.30 గంటల చెన్నై సూపర్ లగ్జరీలో 32, విశాఖ సూపర్ లగ్జరీ రాత్రి 8 గంటలకు ఖాళీలు 31, రాత్రి 9.30 గంటలకు 32, తిరుపతి సూపర్ లగ్జరీ 6.45 గంటలకు 32 ఖాళీలు, 9.45 గంటలకు 34, 10.15 గంటలకు 33 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎంక్వయిరీ నెం. 9959061597.

జిజిహెచ్ సమాచారం



గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో బుధవారం అందించే ఒపి, ఐపి వైద్య సేవలు, వైద్యుల వివరాలు..

జనరల్ మెడిసిన్: మూడవ యూనిట్ డాక్టర్ బి.శైలజ
శస్త్రచికిత్సలు: డాక్టర్ భవాని
గైనకాలజీ: డాక్టర్ సి.అనురాధ
ఆర్థోపెడిక్ : డాక్టర్ విఎన్.కృష్ణప్రసాద్
కార్డియాలజీ (సూపర్ స్పెషాలిటీ: డాక్టర్ ఎం.శ్రీనివాసరావు
రేడియోథెరపీ: డాక్టర్ డిఎస్ రాజునాయుడు
గాస్ట్రోఎంటరాలజీ: డాక్టర్ ఎ.కవిత
యూరాలజీ: డాక్టర్ యు సూర్యకుమారి
ప్లాస్టిక్ సర్జరీ: డాక్టర్ ఎం.మార్కండేయులు
చర్మ వ్యాధులు: డాక్టర్ ఎస్.నాగేశ్వరమ్మ
మానసిక విభాగం: డాక్టర్ ఎన్.మురళీకృష్ణ
చెవి, ముక్కు, గొంతు వ్యాధులు: డాక్టర్ ఎన్.శాంతయ్య
ఆప్తమాలజీ: డాక్టర్ ఉదయ్‌కుమార్
చిన్నపిల్లల విభాగం: ప్రొఫెసర్ డాక్టర్ యశోధర
యోగా నేచురోపతి: డాక్టర్ ఉమాసుందరి
జిజిహెచ్ ఫోన్ నెం: 0863-2220035
సూపరింటెండెంట్: డాక్టర్ డిఎస్ రాజునాయుడు - 9849903089
డిసిఎస్ఆర్ఎంఒ: డాక్టర్ కె.ఆదినారాయణ, సిఎఎస్ **ఆర్ఎంఒ:** డాక్టర్ వైరమేష్
నర్సింగ్ సూపరింటెండెంట్ : పుష్పావతి
ఒపి సమయం: ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు

ఉచితంగా గుండె ఆపరేషన్లు అవసరమైనవారికి డాక్టర్ పాదిల ప్రసాద్ మిలీనియం బ్లాక్‌లోని రెండో ఫ్లోర్‌లో ప్రతిరోజూ వైద్యపరీక్షలు చేస్తారు.



నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

315 మందికి కంటివైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెదకాకాని

జిల్లా అంధత్వ నివారణ సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో వెనిగళ్ల జెడ్‌పి పాఠశాలలో ఉచిత కంటివైద్య శిబిరాన్ని పెదకాకాని శంకర్ కంటి ఆస్పత్రి బుధవారం నిర్వహించింది. 315 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 218 మందిని ఆపరేషన్‌ల కోసం సిఫార్సు చేశారు. వీరికి గురువారం నుండి సోమవారం వరకు శంకర్ కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం నేత్రదానంపై అవగాహన కల్పించారు. శిబిరంలో వైద్యులు కార్తీక్, లిఖిత, ఐబ్యాంక్ ఇన్‌చార్జి అశోక్, హెచ్‌ఎం కల్యాణి పాల్గొన్నారు.



వివరాలు అడుగుతున్న కమిషనర్

పారిశుధ్య నిర్వహణపై కమిషనర్ అసహనం

ప్రజాశక్తి-తెనాలి

పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఏనిమిదవ డివిజన్‌లో బుధవారం ఉదయం కమిషనర్ పర్యటించారు. మస్టర్ రిజిస్టర్‌ను పరిశీలించిన ఆమె వార్డుల వారీగా పారిశుధ్య కార్మికుల కేటాయింపుపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను ప్రశ్నించారు మురుగు కాల్వల్లో కొన్ని రోజులుగా స్ప్రే చేయించకపోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు 21వ వార్డులో పర్యటించిన ఆమె చెత్త రోడ్లపై ఎక్కువగా ఉండటంతో ఎందుకు తొలగించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఆమె వెంట ప్రజారోగ్యశాఖ డాక్టర్ బివి రమణ, సిబ్బంది ఉన్నారు.

స్త్రీ విద్యా సారథి సావిత్రిబాయి

ప్రజాశక్తి - బాపట్ల

స్త్రీలు విద్యావంతులు కావాలని ఉద్యమించిన తొలి సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డివిజన్ కన్వీనర్ అడె బుజ్జి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం వద్దగల ఆమె విగ్రహానికి బుధవారం పూల మాలలేసి నివాళు ర్పించారు. తొలి మహిళా ఉపాధ్యాయినిగా, సామాజిక పరివర్తన విప్లవంతో స్త్రీ విద్య కోసం ఆమె గణనీయమైన పాత్ర పోషించారని చెప్పారు. కార్యక్రమంలో గద్దం ఎలియా, కంచర్ల హిరామ్స్, పులివెత్తు నారాయణ, వెలుగు ప్రాజెక్ట్ ఏపిఎం లక్ష్మి పాల్గొన్నారు.



ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ డి.సుబ్బారావు మాట్లాడారు. బాల్య వివాహాలు, ఇతర దురాచారాలపై సావిత్రిబాయి పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో ఫోరమ్ కార్యదర్శి పి.సి సాయిబాబు, బి. నాగేశ్వరరావు పాల్గొన్నారు

చినికిచినికి గాలివాన

తంగెళ్లమూడి, హాఫ్‌పేట మధ్య వివాదం

ప్రజాశక్తి-తెనాలి రూరల్

నూతన సంవత్సర వేడుకల్లో చోటుచేసుకున్న ఘటనలు రెండు గ్రామాల మధ్య వివాదానికి కారణమయ్యాయి. పెదకాకాని మండలం తంగెళ్లమూడి, తెనాలి మండల హాఫ్‌పేటకు చెందిన దళితవాడల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం నేలకొన్న ఘటనలపై పోలీసుల కథనం ప్రకారం.. తంగెళ్లమూడికి చెందిన యువకులు గతనెల 31వ తేదీ అర్ధరాత్రి హాఫ్‌పేటలో ద్విచక్రవాహనాలపై తిరిగుతూ పలువురిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. గమనించిన కొందరు ప్రతిఘటించడంతో వారు తమ ద్విచక్రవాహనాలు రెండింటిని అక్కడే వదిలేసి పరారయ్యారు. వాటిని స్థానికులు పంచాయతీ కార్యాలయానికి తరలించారు. ఈ వివాదం కాస్త చిలికిచిలికి గాలివానలా మారింది. దీనిపై రెండ్రోజులుగా రెండు గ్రామాల మధ్య చర్చలు, రాజీ యత్నాలు నడుస్తున్నా కొలిక్కి రాలేదు. అయితే హాఫ్‌పేటలోని తమ స్నేహితులకు శుభాకాంక్షలు చెప్పడానికి వెళ్లామని, అక్కడివారు అడ్డుకోవడంతో భయపడి పరుగెత్తారని తంగెళ్లమూడికి చెందిన వారు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ద్విచక్రవాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లేందుకు రూరల్ పోలీసులు హాఫ్‌పేటకు బుధవారం వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు. రాజీ చేసేందుకు తెనాలి ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు ఆధ్వర్యంలో హాఫ్‌పేట సర్పంచ్ రవిచంద్ర గృహంలో చర్చించేందుకు పోలీసులు చర్యలు చేశారు. పెదకాకాని సిఐ చంద్రమౌళి, తెనాలి రూరల్ ఇన్‌చార్జి సిఐ బి.అశోక్‌కుమార్ తంగెళ్లమూడి గ్రామస్తులతోను చర్చించారు. తంగెళ్లమూడి గ్రామస్తుల నుండి సరైన స్పందన లేకపోవడంతో యువకులపై కేసు నమోదు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. యువకుల తీరుపై హాఫ్‌పేట మహిళలు నిరసన తెలిపిన క్రమంలో ఇరు గ్రామాల్లోని రోడ్లపై పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



నిరసన తెలుపుతున్న హాఫ్‌పేట మహిళలు - వారిస్తున్న పెదకాకాని సిఐ



స్వాధీనం చేసుకున్న బైక్‌లు, పగిలిన పైప్‌లైన్

పైపులైను ధ్వంసం : అనుమర్లపూడి నుంచి తంగెళ్లమూడి మీదుగా హాఫ్‌పేటకు తాగునీరు పైపులైను ద్వారా సరఫరా అవుతోంది. తంగెళ్లమూడి సమీపంలోని వంతెన కింద పైపును మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలకొట్టారు. ఇది వారి పనేంటే వారి పని అని ఇరు గ్రామాల వారు ఆరోపించుకుంటున్నారు.

వైద్య ఆరోగ్య రంగాలపై ప్రభుత్వం దృష్టి

ప్రజాశక్తి - రేపల్లె

వైద్య ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాన్ని ప్రథమంలో నిలిపేలా సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రేపల్లె ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం, నగరం గ్రామాలలో 30 పడకల నూతన ఆస్పత్రిలను నిర్మించామని, ధూళిపూడిలో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశామని చెప్పారు. రేషన్ కార్డులు, బీమా బాండ్లు, పింఛను పత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ధనుంజయ, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ గుప్తా పాల్గొన్నారు.



రిక్షాలు అందిస్తున్న ఎమ్మెల్సీ అన్నం

బాపట్ల రూరల్: కొండబోట్లవారిపాలెం సభలో ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ మాట్లాడారు. 90 శాతం సబ్సిడీపై 35 మంది ఎస్సీలకు బల్ల రిక్షాలు అందించారు. రిక్షా కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. కంకటపాలెంలో ఎస్‌టిలకు త్వరలో గృహాలు నిర్మిస్తామన్నారు. సర్పంచ్ గాళ్ళ విజయనిర్మల, టిడిపి మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, సాంబశివరావు, జి.కె.నాయుడు, ఏడుకొండలు, సుబ్బారావు పాల్గొన్నారు.

తెనాలి: పట్టణంలోని 5, 6, 7, 8 వార్డుల్లో సభలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుదలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్పోరేట్ ఆస్పత్రుల్లో కన్నా మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుతున్నాయన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన తల్లిపిల్లల వైద్యశాల త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరాను నిరంతరంగా అందించేందుకు కనెక్షన్‌లు ఇస్తున్నామన్నారు. ఐదవ వార్డులో 1052 స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆయన రేషన్‌కార్డులు, పించన్లు, ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు అందజేశారు. ప్రత్యేకాధికారి ప్రసన్నలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, వైస్ చైర్మన్ షేక్ నియాజుద్దీన్, కమిషనర్ కె.శకుంతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించి ఆమె కృషిని కొనియాడారు.

తెనాలి రూరల్ : జగ్గడిగుంటపాలెం, పెదరావూరు సభల్లో ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, చంద్రన్న కానుక ఆయా గ్రామ సభల్లో లబ్దిదారులకు అందజేశారు. ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు, జడ్‌పిటిసి జయలక్ష్మి, ఎడిఎ శ్రీకృష్ణదేవరాయలు, తహశీల్దార్ జి.వి.సుబ్బారెడ్డి, ఎంపిడివో జి.వాణి, ఎఒ వెంకట నరసయ్య, సర్పంచ్ సుధీర్ పాల్గొన్నారు.

పెదకాకాని : వెంకటకృష్ణాపురంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్ మాట్లాడారు. 19 కుటుంబాలకు రేషన్ కార్డులు, 52 మందికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కార్పోరేషన్ రుణపత్రాలు అందించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టి.శివపార్వతి, ఎంపిపి బి.చంద్రికరాణి, ఎంపిడిఒ శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి కె.సాంబయ్య పాల్గొన్నారు.



యుటిఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థినులు

సావిత్రిబాయిపూలేకు యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నివాళులు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా యుటిఎఫ్ కార్యాలయంలో కార్యక్రమానికి మండల అధ్యక్షులు యేసయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎన్.నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్ షర్మిల మాట్లాడారు. నాయకులు పివి శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ, జి.ఏసోబు, ఎన్.శివకుమారి, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వి.భగవాన్‌దాస్, పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులు భార్గవ్, షేక్ జాఫర్ పాల్గొన్నారు.

విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయండి

ప్రజాశక్తి-అమర్తలూరు

తమకు పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు, రేషన్ కార్డుల కోసం ప్రజలు జన్మభూమి సభల్లో విరివిగా వినతులిస్తున్నారు. ఇప్పటికే తాము పలుమార్లు అర్జీలు పెట్టుకున్నా జన్మభూమి కమిటీల వారు ఎంపిక చేయకుండా వారికిష్టమైన వారికే ఇచ్చుకుంటున్నారని, అర్హులమైనా వాటిని పొందాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. బుధవారం మండలంలోని యడవూరు, మూలాగ్రు గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. మూల్పూరు సభలో గ్రామానికి చెందిన కొందరు రైతులు తాము మొక్కజొన్న పంట వేశామని, కూచిపూడి, మూల్పూరు గ్రామాల్లో వాటర్‌షెడ్‌లు ఉన్నాయని పగలు 7 గంటలు నిరంతరం కరెంటు సరఫరా చేయాలని కోరారు. అవకాశం ఉంటే అదనంగా 2 గంటలు కరెంటు సరఫరా చేయాలన్నారు. వెంటనే ఎలక్ట్రికల్ ఎఇని పిలిపించగా అదనంగా సరఫరా చేయడంపై విన్నవిస్తే ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు రోడ్డు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. కొందరు రైతులు డొంకరోడ్ల నిర్మాణం కోసం విన్నవించారు. ఇప్పటికే అంచనాలు పంపించామని, అనుమతులు వస్తే నిర్మాణం చేపడతామని పంచాయతీ రాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎంపిపి బొంతా నాగమల్లేశ్వరి మాట్లాడుతూ మంత్రి ఆనందబాబు సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేయించారని, మార్చి నాటికి అన్ని దళితవాడల్లో సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. జడ్‌పి మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థినుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో సర్పంచ్ మూల్పూరు రోజ్‌మేరీ, ఎంపిడిఒ పి.శ్రీనివాసులు, సిహెచ్. రవికాంత్, ఎంపిటిసి లలితకుమారి, టిడిపి నాయకులు మాణిక్యారావు, ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి నాగమల్లేశ్వరి

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నాగబ్రహ్మచారి

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఈ నెల 27 నుంచి తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నాగబ్రహ్మచారి పిలుపునిచ్చారు. బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీస్‌రేట్ రద్దుచేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు. సమ్మెకు పర్మినెంట్ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ కమిటీ మద్దతు తెలియజేస్తున్నట్లుగా తెలిపారు. 7వ తేదీన గుంటూరు విద్యుత్ భవన్‌లో జరిగే బహిరంగసభకు కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. 20 నుంచి 23 తేదీల వరకు కలెక్టరేట్ వద్ద జరిగే నిరాహారదీక్షల్లో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని కోరారు. సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఉల్లంఘిస్తుందని విమర్శించారు. 27వ తేదీ నుంచి విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వెంకటరామిరెడ్డి, జి.రవి, జి.వెంకటపతి, జి.శివ నాగరాజు, ఓంకార్, వెంకట్రావు, ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగబ్రహ్మచారి

కళ్యాణమండపానికి వితరణ

తాడేపల్లి : మండలం లోని వడ్డేశ్వరంలో గ్రామస్తులు కళ్యాణమండపం లేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బం దులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన కత్తిక మల్లికార్జునరావు(బుల్లెబ్బాయి) కళ్యాణమండపం నిర్మాణానికి ముందుకొచ్చారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల వెంకటేశ్వరస్వామి ఆలయం సుమారు 8 సెంట్ల స్థలంలో కళ్యాణమండపం నిర్మాణపనులు చేపట్టారు. సుమారు రూ.40లక్షలు నిధులు వెచ్చించడానికి ఆయన ముందుకొచ్చారు. ఇంత పెద్దఎత్తున నిధులు వెచ్చించి కళ్యాణమండపం నిర్మాణం చేపట్టిన కత్తిక మల్లికార్జునరావు (బుల్లెబ్బాయి)ను పలువురు అభినందిస్తున్నారు. ఆయన ప్రస్తుతం వడ్డేశ్వరం పంచాయతీ పాలకవర్గ సభ్యులుగా ఉన్నారు. ఆయన భార్య కత్తిక మల్లీశ్వరి వడ్డేశ్వరం సర్పంచ్‌గా ఉన్నారు.


నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు

ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి కార్యాలయంలో బుధవారం టిడిపి పట్టణ అధ్యక్షులు మునగపాటి వెంకటమారుతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పూలేనని పేర్కొన్నారు. దేశంలోని మహిళలందరికీ ఒక ఆదర్శమూర్తి అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెలగపాటి విలియం, ఎం.నాగేశ్వరరావు, జెవి.సుబ్బారావు, మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో : వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మునగాల మల్లే శ్వర రావు, ఎంపిపి పి.రత్నకుమారి, సంకె సునీత, వేణు గోపాల సోమిరెడ్డి, ఎండి.ఫిరోజ్, ఎస్‌కె.సుబాని పాల్గొన్నారు.


సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న చిరంజీవి, తదితరులు

చినకాకానిలో జన్మభూమి రసాభాస

సమస్యలపై అధికారులను నిలదీసిన సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

జన్మభూమి ఐదో విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని చినకాకానిలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. వివిధ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అధికారులను గ్రామస్తులు నిలదీయగా బయట నుండి వచ్చిన టిడిపి కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నంచేశారు. దీంతో జన్మభూమి సభ ఉద్రిక్తంగా మారింది. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తొలుత అధికారులు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సభలో సిపిఎం మండల కార్యదర్శి వై.గంగాధరరావు మాట్లాడుతూ ఇళ్లస్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత 10 సంవత్సరాల కాలంలో కనీసం ఒక సెంటు భూమి కూడా ఇళ్లస్థలం కింద పేదలు ఇవ్వలేదని చెప్పారు. కుటుంబాలు పెరిగిపోవడం, ఒకే ఇంట్లో నాలుగైసి కుటుంబాలు జీవనం కొనసాగి స్తున్నాయని ఈక్రమంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన జన్మభూమి నుంచి పలుమార్లు ఇళ్లస్థలాలకోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎవరికీ కేటాయించిన దాఖలాలు లేవన్నారు. గత జన్మభూమిలో చెరువు, పోరంబోకు ఇళ్లస్థలాల్లో నివాసముంటున్నవారికి క్రమబద్ధీకరించి ప్లాట్లు కేటాయిస్తామని చెప్పినప్పటికీ ఆ మేరకు అమలు జరగలేదన్నారు. అదేవిధంగా గ్రామ పరిధిలోని గుంటూరు ఛానల్ నుండి నంబూరు ఛానల్ వరకు గల రోడ్లు మెటల్‌వేశారని రాళ్ళు పైకిలేచి గుంతలు ఏర్పడి గ్రామస్తులకు తీవ్ర ఆటంకంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా లేళ్లవాగు ఎన్నార్టె నుండి గుంటూరు నల్లా వరకు కొనసాగుతున్న క్రమంలో పంట పొలాలన్నీ ముంపుకు గురవుతున్నాయని, ఈ క్రమంలో పూడిక తీయించాలని కోరారు. కౌలు రైతులు అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్న క్రమంలో కౌలు రైతులందరికీ రుణాలు, పరపతిని అందించేందుకు గుర్తింపుకార్డులు మంజూరుచేయాలని గంగాధరరావు డిమాండ్‌చేశారు. వితంతు పింఛన్లకు అర్హులైనప్పటికీ భర్త మరణ ధ్రువీకరణ పత్రం లేదనే పేరుతో పింఛన్లు నిలుపుదలచేయడం తగదన్నారు. అదేవిధంగా గ్రామంలో అనేకమంది రుణమాఫీకి నోచుకోలేదని, గ్రామంలో రుణమాఫీ అమలు తీరుతెన్నులు సక్రమంగా లేవని ప్రశ్నించారు. ఈ క్రమంలో గ్రామం వెలుపల నుండి వచ్చిన కొంతమంది టిడిపి అనుకూల కార్యకర్తలు రుణమాఫీ చేశామంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గ్రామస్తులకు బయట నుండి వచ్చిన టిడిపి కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామస్తులు రుణమాఫీ అమలుచేయాలంటూ పెద్దఎత్తున నినాదాలుచేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని సభ జరిపేందుకు ప్రయత్నించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కె.శ్రీనివాస రావు, వార్డు సభ్యులు మర్రి వెంకటేశ్వరరావు, కుక్కమళ్ళ అమలేశ్వరరావు, మల్లవరపు శంకరరావు, గండికోట శివకోటి, ప్రకాష్, లింగినేని వెంకటేశ్వరరావు, కాజ సాంబ శివరావు, మైలా శంకర్, గోపాలరావు పాల్గొన్నారు.


చినకాకానిలో టిడిపి, సిపిఎం కార్యకర్తల మధ్య వాగ్వివాదం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని వీర్లపాలెంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి 40 అర్జీలను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్, జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ స్వామి, ఈఒపిఆర్‌డి నాగలక్ష్మి, ఎంపిపి చల్లపల్లి భారతిదేవి, జెడ్‌పిటిసి ఏళ్ళ జయలక్ష్మి, సర్పంచ్ తాడిబోయిన శివయ్య, ఉప సర్పంచ్ గోళ్ళ శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శృంగారపురం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో శ్మశానస్థలం సర్వే సమస్య ప్రధానంగా నిలిచింది. 9మందికి కొత్తగా రేషన్‌కార్డులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లి స్వర్ణలతమ్మ, సర్పంచ్ ఎస్.రత్నం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంగళగిరి పట్టణంలో

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని 4,5,6,7 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా వార్డుల్లో మున్సిపల్ అధికారులు టీములుగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు వార్డుల్లోనూ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి.నాగేశ్వరరావు పాల్గొని రేషన్‌కార్డులను పంపిణీచేశారు. మంజూరైన పింఛన్ల జాబితాలను ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పి.ఏడుకొండలు, డి.దివ్యకుమారి, కె.శ్రీనివాసరావు, డి.మోహన్‌బాబు పాల్గొన్నారు.

6న విజె విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, విజె జూనియర్, డిగ్రీ కాలేజీల ఆధ్వర్యంలో 6వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లుగా కళాశాల డైరెక్టర్ పి.రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఆజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, ఎంబిఎ పూర్తిచేసిన అర్హులైన యువకులు మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. వివరాల కోసం 9398600922 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

దళితులపై దాడికి ఖండన

ఎఎన్‌యు : పత్తిపాడు మండలంలోని పెదగొట్టిపాడు గ్రామంలో దళితులపై పెత్తందారులు దాడికి పాల్పడడంపై వర్సిటీ ఎన్‌డిఎస్‌ఎఫ్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించింది. కేవలం పెత్తందారుల దురహంకార దాడేనని, వెంటనే దాడికి పాల్పడినవారిని అరెస్టుచేసి అట్రాసిటీ కేసు నమోదుచేయాలని సంఘ నాయకులు డిమాండ్‌చేశారు. కర్నూలు జిల్లా నక్కలదిన్నె గ్రామంలోనూ, మహారాష్ట్రలోని పూణె సమీపంలో విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్ జరిపిన హింసాత్మకదాడులను సంఘ నాయకులు పవన్, సునీల్, నాగరాజు, రాజ్‌కుమార్‌లు ఖండించారు.

విటిజెఎం కళాశాలలో కబడ్డీ, త్రోబాల్ పోటీలు

మంగళగిరి : జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక విటిజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాలల మహిళా కబడ్డీ, త్రోబాల్ పోటీల నిర్వహించారు. త్రోబాల్ విభాగంలో విజేతలుగా నారాయణ జూనియం కళాశాల, రన్నర్స్‌గా విటిజెఎం కళాశాల జట్లు నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.నిర్మల కుమారి, జాతీయ సేవా ప్రోగ్రామ్ అధికారి జి.నాగేశ్వరరావు, అధ్యాపకులు మోహనరావు, జయపాల్ బాబు, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ రాజా మెర్సిన్‌బాబు పాల్గొన్నారు. కబడ్డీ పోటీల్లో విన్నర్స్‌గా విటిజెఎం డిగ్రీ కళాశాల రన్నర్స్‌గా సికె.జూనియర్ కళాశాల విజయం సాధించారు.


మాట్లాడుతున్న హెచ్‌ఎం రాయల సుబ్బారావు

చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు పంపిణీ

తాడేపల్లి : తాడేపల్లి జెడ్‌పి హైస్కూల్లో బుధవారం చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీచేశారు. ఇందులో మినిమమ్ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు రాయల సుబ్బారావు తెలిపారు. జెడ్‌పిటిసి డి.శైలజారాణి మాట్లాడుతూ 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 170 మంది విద్యార్థులకు పుస్తకాలు అందించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు డిజిటల్ తరగతులు, కంప్యూటర్ శిక్షణ, అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, వార్డు కౌన్సిలర్ లక్ష్మీరోజా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

మండలంలోని ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యాజ్యోతి పథకం కింద స్టడీ మెటీరియల్‌ను పంపిణీచేశారు. సర్పంచ్ వింజమూరి జ్యోత్స్న మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు మొసలి పకీరయ్య, విద్యాకమిటీ మాజీ చైర్మన్ తాతాకోటయ్య, హెచ్‌ఎం.షరీఫ్, పిఇటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ప్రచార సభలే!

మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం ఎమ్మెల్యే ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈపూరు మండలం ఊడిజర్ల గ్రామంలో జరిగిన సంక్షేమ పథకాల అవినీతిపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఒక ఇంటిలో ముగ్గురి పేర్లతో మరుగుదొడ్డి బిల్లులు పొందారన్నారు.అలాగే ఒకే ఇంటిలో భార్య,భర్త పేరుతో బిల్లులు మంజూర య్యాయని,మరుగుదొడ్డి బిల్లుల్లో లక్షల్లో అవినీతి జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు ఫించన్లు అందలేదన్నారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన అంశాలు, ప్రస్తుతం నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై స్పీకర్ కోడెల శివ ప్రసాదరావుతోపాటు పలువురు నేతలు ప్రసంగాలు కొనసాగడం విశేషం. జిల్లాలో మంత్రులు, ముఖ్య నాయకులు,ఉన్నతాధికారులు హాజరు అవుతున్నసభలకు కొంత మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు అవుతుండగా మిగతా చోట్ల సభలకు ప్రజల హాజరు పల్చగానే ఉంటోంది. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సభలకు దూరంగానే ఉంటున్నారు. అయితే పింఛన్లు, చంద్రన్నకానుక, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ప్రజలను సభలకు హాజరు అయ్యేలా స్థానిక నేతలు అధికారులు ప్రయత్నిస్తున్నా కొన్ని ప్రాంతాల్లో సభలకు ప్రజల హాజరు పల్చగానే ఉంటోంది.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-తుళ్ళూరు

మంగళగిరి గుడ్‌షెపర్డు కాన్వెంట్ ఆధ్వర్యంలో బుధవారం తాళ్ళాయపాలెం లంకవాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు.గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ రాణీ,ఉషా పేద మహిళలకు దుప్పట్లు అందజేశారు.ముందుగా లంకలో 'శాంతి భద్రత-వివాద పరిష్కారం' అన్న అంశంపై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిస్టర్ రాణి మాట్లాడుతూ చలి తీవ్రత నానాటికీ పెరుగుతున్న దృష్ట్యా పేదలకు ఉపశమనం కలిగించేందకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.వృత్తినైపుణ్యంను పెంపొందించుకొనడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ ఉషా,లీగల్ ప్రాజెక్టు ప్రతినిది అత్తోట పోతురాజు,పులిపాక పుష్పాంజలి,పులివర్తి ఏసమ్మ,కంచర్ల జయమ్మ పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న అర్బన్ ఎస్‌పి విజయరావు

పెదగొట్టిపాడులో వీడని బూట్ల శబ్ధం

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

పత్తిపాడు మండలం పెదగొట్టిపాడులో మూడురోజుల క్రితం రెండు సామాజిక తరగతుల మధ్య నెలకొన్న ఘర్షణ నేపథ్యంలో అర్బన్ ఎస్పీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. బుధవారం కూడా అర్బన్ ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో డిఎస్పీలు, సిఐలు, పలువురు కానిస్టేబుళ్లు గ్రామంలో పర్యటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 144 సెక్షన్ ఇంకా మరికొన్ని రోజులపాటు ఉంటుందని ఎస్పీ తెలిపారు. దీంతో గ్రామంలోని ప్రతి వీధిలో పోలీసులు తిరుగుతుండటంతో పోలీస్ బూట్ల శబ్దంతో ప్రజలు కూడా నిశబ్దంగా ఉండిపోతున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ ఎవైనా సంఘటనలు జరిగినప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని, చిన్నపాటి విషయం వద్ద పెద్దఎత్తున ఘర్షణలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామంలో శాంతి నెలకొల్పటానికి గ్రామ పెద్దలతో చర్చించనున్నట్టు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

రైతు శిక్షణకు సుస్తి

పాలయ్యారు. తొలిరోజున 1290 మంది, రెండో రోజున 1440 మంది, మూడో రోజున 370 మంది, నాలుగో రోజున 341 మంది ఆరోగ్య శిబిరాల్లో వైద్యం కోసం క్యూలు కట్టారు. నిల్వ ఉన్న ఆహారాన్ని వడ్డించటం, మసాలను ఎక్కువగా వాడటం తదితర కారణాల వల్ల గత రెండు రోజులుగా ఆహారం సరిపడక కడుపునొప్పితో 70 మందికి పైగా విలవిలలాడారు. వీరంతా విరేచనాలు, వాంతులతో నానాయాతన పడ్డారు. ఫుడ్‌పాయిజన్ వల్ల 20మందికి పైగా సెలైన్లు ఎక్కించారు. ఈ విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్-2 ఎం.వెంకటేశ్వరరావు, జె.డి.ఎ ఎం.విజయభారతి ఫుడ్ కమిటీ సభ్యులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి, రైతులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని లేనిచో వారిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం ఆరోగ్య శిబిరాలలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు. అనారోగ్యం పాలవటంతో పలువురు శిక్షణ కార్యక్రమం పూర్తికాకుండానే వెనుదిరుగుతున్నారు.

డాక్టరు జి.కీర్తి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి క్యాంప్ మెడికల్ ఆఫీసర్

సాధారణ బలహీనత, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ వల్ల చికిత్స కోసం వస్తున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగితే పరిస్థితి మరోలా ఉంటుంది. మసాల ఎక్కువగా వాడటం వల్ల 60 నుంచి 70 మంది దాకా అజీర్తికి గురయ్యారు. ఇదే విషయాన్ని క్యాంప్ ఇన్‌చార్జ్ డాక్టరు చంద్రశేఖర్ జేసి ఎం.వెంకటేశ్వరరావవు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మసాలాలు తగ్గించి, పెరుగు ఎక్కువగా అందుబాటులో ఉండేలా మెనూను మార్చారు. అప్పటి నుంచి కడుపునొప్పి కేసులు తగ్గాయి. వాతావరణంలో మార్పుల వల్ల చాలామంది సైనసైటిస్ వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటిదాకా 20 మందికి సెలైన్లు ఎక్కించాం. మరింత మెరుగైన వైద్యం కోసం జిజిహెచ్‌కు తరలించాం. అందరి ఆరోగ్యం నిలకడగానే ఉంది.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తి

ఎ.రమణమ్మ మహిళా రైతు

చిత్తూరు జిల్లాలో వాయల్పాడు మండలంలోని

చాకిరేవుపల్లిగ్రామం

మిగిలిన పదార్థాలను ప క్కరోజు వడ్డిస్తున్నారు. దీంతో చాలామంది కడుపునొప్పితో బాధపడుతున్నారు. రెడీమేడ్ టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేశారు. చాలామంది వాటిని ఉపయోగించకుండా బయటనే మూత్ర విసర్జన చేయటం వల్లే ఇన్‌ఫెక్షన్లు సోకుతున్నాయి. అధికారులు దీనిపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

వై సరస్వతి మహిళా రైతు

కర్నూలు జిల్లా ఓరుకల్లు మండలంలో నన్నూరు గ్రామంలో వాలంటీర్‌గా పనిచేస్తున్నాను.. రెండు రోజులుగా కళ్లు విపరీతంగా మండుతున్నాయి. రైతు శిక్షణా ప్రాంగణంలో విపరీతంగా దోమలున్నాయి. దోమ కాటువల్ల చాలామంది కదల్లేని, మాట్లాడలేని స్థితిలో తీవ్ర జ్వరాలతో మంచాన పడ్డారు. నా పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఎప్పుడూ ఈవిధంగా జరగలేదు. మాట్లాడేందకు కూడా ఓపిక ఉండటం లేదు. ఏమి సహించటంలేదు.

మమత

అనంతపురం జిల్లా తాడిమర్రి గ్రామం. రెండు రోజులుగా విపరీతమైన కడుపునొప్పి వస్తోంది. రాత్రి, ఈరోజు ఆహారం కూడా తీసుకోలేదు. ఆహారం పడలేదని డాక్టర్లు చెబుతున్నారు. సెలైన్లు ఎక్కించిన తరువాత కొంత ఉపశమనంగా ఉంది. మందులు వాడుతున్నాను. ఎంతో ఆశగా శిక్షణ కోసం వచ్చి మంచాన పడటం బాధగా ఉంది.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

వ్యవసాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్

ప్రజాశక్తి- గుంటూరు సిటీ ప్రతినిధి



వ్యవసాయం రంగంలో రాబోయే రోజుల్లో పలు విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తాయని వ్యవసాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గత మూడు రోజులుగా జరుగుతున్న పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రైతు శిక్షణా కార్యక్రమం బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కమిషనర్ హరి జవహర్ మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్ల వల్ల కేన్సర్, మధుమేహం, గుండె జబ్బుల బారిన పడుతున్నారనే విషయాన్ని తాను డాక్టరుగా ఉన్నప్పుడు గమనించానని తెలిపారు. తాను తండాకు చెందినవాడినని, తాను ఏ విధంగా వ్యవసాయ శాఖ కమిషనర్‌గా ఎదిగిన తీరును వివరించి అందరిలో స్ఫూర్తి నింపారు. దశాబ్దాల కిందట చిరుధాన్యాలతో తయారు చేసిన విధానంతో పాటు ఆరోగ్యంగా జీవించిన విధానం గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రెండు లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువుల వాడకం తగ్గిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని లబ్ధి పొందాలని సూచించారు. సుభాష్ పాలేకర్ మాట్లాడుతూ నేల తల్లితో సమానమని, నేలను ఎప్పుడూ ఆచ్ఛాదనతో కప్పి ఉంచాలన్నారు. నేల పొరల స్వభావాన్ని, నేలమీద, ప్రకృతిలో ఉన్న సహజ చక్రాలు, ఆచ్ఛాదన అనే అంశాన్ని, మట్టిపొరల కూర్పు వివరాలను, సూక్ష్మ పోషకాలను తెలిపారు. మహా రాష్ట్రలోని సాత్పూర పర్వత శ్రేణుల్లో ప్రకృతి వ్యవసాయ విధానం పనిచేస్తున్న తీరును చెప్పారు. లోతైన పొరల నేల, పైన ఉండే నేలలోని మొక్కల మూలాల మధ్య సహజీవన సంబంధం ఉందన్నారు. విలువైన షోషకాలు ప్రకృతి నేలల్లోనే లభ్యమవుతుతాయని, ఎటువంటి రసాయన, ఎరువులు వాడాల్సిన అవసరముండదన్నా రు. స్వయం అభివృద్ధి చెందుతున్న స్వభావం, స్వయం పెంపకాన్ని పెంపొందించే వివిధ సహజ వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో వివరించారు. ఆహారం, పోషక చక్రం, శక్తి చక్రం, నీటి చక్రం, నత్రజని చక్రాల గురించి, ఇది ప్రభావితం చేసే మొక్కలు, వివిధ అంశాల మధ్య సంబంధం గురించి వివరించారు. నేలను, ఆచ్ఛాదనలను ఇతిహాసాల్లోని పాత్రలతో పోల్చారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, TENALI
Dispute No. 17/2017

Between :
M/S. Margadarsi Chit Fund PVT.Ltd., Station Road, Tenali ... Disputant
And
Mr. Masa Pranitha and Others ... Opponents

OPPONENT - 4
Mr. Naralasetty Netaji Subhash Chandra Bose, S/o Sri Rama Murthy, Real Estate and Aqua Business, R/o D.No.19-3-7, Naralasetty Vari palem, Bapatla po & Mdl., Guntur.

Whereas the above named disputant filed the above Dispute against you for Recovery of a sum of Rs. 10,93,118/- for final notice of you that you are hereby required to appear before the deputy Registrar of Chits, Tenali on 23-01-2018 at 11.00 a.m, either personally or through an advocate and file your defence/ objections, if you fail to attend the office of the deputy Registrar of chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the deputy Registrar of Chits)
B.M.S.D.PRASAD
ADVOCATE
TENALI

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎమ్.వి.ఒ.పి.నెం : 39/2017
బిట్వీన్
గుర్రం ఉషారాణి ...పిటీషనర్
వర్సెస్
ఎస్.కె.మహమ్మద్ గౌస్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

ఆర్1) షేక్ మహమ్మద్ గౌస్ తండ్రి : మదీనావలి, డోర్‌నెం :1-106, కొత్తపేట, మంగళగిరి (పోస్ట్), గుంటూరు (మం) ,లారీడ్రైవర్, బేరింగ్ నెం : ఎపి31 టిఇ 2967

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ యాక్సిడెంట్‌లో కలిగిన గాయాలు కారణంగా నష్టపరిహారం కోరుచూ, మీపై కేసు దాఖలు చేయగా ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీకు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం 23-01-2018 కి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరుగాని మీ తరపు న్యాయవాది గాని గాని పై కోర్టులో స్వయముగాని మీరు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోనవలెయును.లేని యెడల మీ పరోక్షమందు దావా విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
వేముల వెంకట పవన్‌కుమార్
అడ్వకేట్,ఒంగోలు
సెల్ : 9885384348

నోటీస్
అద్దంకి సీనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టు అద్దంకి
ఐ.ఎ నెం. 1045/2016
ఓ.ఎస్ నెం. 115/2016
గుండపనేని శ్రీనివాసరావు ...వాది/పిటీషనర్లు
మరియు
ఉప్పాల మదుసూధనరావు వగైరాలు ..ప్రతివాదులు/రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంట్ : ఉప్పాల శ్రీనివాస పూర్ణచంద్ర సంజీవరావు తండ్రి పూర్ణయ్య అన్నవరప్పాడు గ్రామం, రొంపిచర్ల మండలం, నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు పరిధి.

పై నంబరు ఐఎ 1045/2016 ,దావా నెంబరు 115/2016లో వాది ప్రతివాదులు/రెస్పాండెంట్లుపై ఇంజక్షను పరిహారము కోరుతూ అద్దంకి కోర్టులో దావాతోపాటు ఐఎ నెం.1045/2016 దాఖలు చేయగా దానిపై మీకు ,మిగతా రెస్పాండెంట్లుకు నోటీసులు పంపగా రెస్పాండెంట్లు 1టు 2 వారు తీసుకొని కోర్టుకు రానందున ఎక్సుపార్టీ చేసియున్నారు. 3వ రెస్పాండెంటు అగు మీరు నోటీసులు తీసుకొనని కారణమున శ్రీ కోర్టువారు మీ నోటీసు జారీ నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు పంపమని ఆర్డర్ వేసినారు. అందుకుగాను వాయిదా 22-1-2018 వేసియున్నారు. కావున మీరు 22-1-2018వ తేదిన ఉదయం 10.30 గంటలకు మీరుగాని స్వయంగా లేక మీ తరుపున మీ ప్లీడరు గాని హాజరై కౌంటర్ దాఖలు చేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడును.

వాయిదా 22-1-2018
అద్దంకి. **పిఎల్ఎన్ ప్రసాద్**
తేది.3-1-2018 న్యాయవాది
అద్దంకి , ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9848080806

నోటీస్
అద్దంకి సీనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టు అద్దంకి
దావా నెం. 115/2016
గుండపనేని శ్రీనివాసరావు ...వాది
మరియు
ఉప్పాల మదుసూధనరావు వగైరాలు ...ప్రతివాదులు
3వ ప్రతివాది : ఉప్పాల శ్రీనివాస పూర్ణచంద్ర సంజీవరావు తండ్రి పూర్ణయ్య అన్నవరప్పాడు గ్రామం, రొంపిచర్ల మండలం, నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు .

పై నంబరు దావాలో వాది ప్రతివాదులుపై దావా అగ్రిమెంటు 8-5-2015 తేదితో ప్రతివాదులు వ్రాయించి ఇచ్చిన దానిపై ప్రతివాదులు రిజిస్టర్ చేయనందున రిజిస్టర్ కోర్టు ద్వారా ప్రతివాదులతో చేయించమని లేని యెడల కోర్టు ద్వారా చేయించమని మొదలగు పరిహార ములలో దావా వేయగా దావాలోని ప్రతివాదులు 1,2 వారు నోటీసు తీసుకొని కోర్టుకు రానందున ఆన్సర్ దాఖలు చేయనందున ఎక్సుపార్టీ చేసినారు. 3వ ప్రతివాది అయిన మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొననందున పేపరు పబ్లికేషన్ ద్వారా మీ నోటీసు జారీ నిమిత్తం వాయిదా 22-1-2018 వేసియున్నారు. కావున మీరు వాయిదా 22-1-2018 ఉదయం 10.30గంటలకు పై కోర్టు వారి వద్ద మీరు స్వయంగా మీ తరుపున మీ ప్లీడరు గాని హాజరై ఆక్షేణలుగాని, దావాలో అన్సర్ దాఖలు చేయుటగాని చేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడును.

వాయిదా 22-1-2018
అద్దంకి. **పిఎల్ఎన్ ప్రసాద్**
తేది.3-1-2018 న్యాయవాది
అద్దంకి , ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9848080806

ఆనందలహరికి గోలి, గంగరాజుపల్లె పాఠశాలలు ఎంపిక

రెంటచింతల: మండలంలోని గోలి, కొత్త గంగరాజుపల్లెకు చెందిన మండల పరిషత్ పాఠశాలలు ఆనందలహరి పథకానికి ఎంపికైనట్లు స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ జాలాది రవి బుధవారం తెలిపారు. ప్రభుత్వం అంద జేసిన అభ్యాసన సామాగ్రి ఇతర ఆటవస్తువులు ఆయన పరిశీలించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా బోధన జరగాలన్నారు. ఆయా స్కూళ్లకు 5 ట్యాబులు, ర్యాకులు, ట్రేలు సెయింటు బాక్సులు అందజేసినట్లు హెచ్ఎం వెంకటేశ్వర్లు, షమీమ్ సుల్తానా తెలిపారు.


మోడల్ టెస్ట్ పేపర్లను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపరును యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆర్.సాల్మన్‌రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు రావటానికి టెస్టుపేపర్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో మండల మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఒర్సు సాగరుబాబు, బుచ్చిరెడ్డి, నాగిరెడ్డి, నాసరయ్య, మల్లిఖార్జునరావు, పుల్లారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-క్రోసూరు

మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై క్రోసూరు మోడల్ స్కూల్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఇగ్నీషిఎస్‌లు పాల్గొని విద్యార్థులకు సూచనలిచ్చారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదని, లక్ష్యసాధనలో ఓర్పు, సహనంతో కష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఝాన్సీ వాణి, ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రభుదాసు, మార్కెట్ యార్డు చైర్మెన్ ఏపూరి నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ బి. రామకృష్ణ, భైభారత్ స్కూల్ డైరెక్టర్ జైనేంద్రారెడ్డి, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

దళితులపై కౌంటర్ కేసులు దారుణం

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు దళితులపై అగ్రకుల దుర్మార్గులు దాడిని ప్రజా సంఘాల నాయకులు ఖండించారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో విలేకరులతో రాష్ట్రకార్యదర్శి కె.కృష్ణ, వై.వెంకటేశ్వరరావు, జాన్‌పాల్ తదితరులు మాట్లాడుతూ దళితులపై దాడిచేసిన వారిని శిక్షించకుండా రాజీపడనందుకే గొట్టిపాడు దళితులపై కౌంటర్ కేసులు నమోదు చేశారని వారు ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చినాక దళితులపై దాడులు తీవ్రంగా పెరిగాయని విమర్శించారు. దళితులకు రక్షణ కల్పించాలని కోరారు.

జన్మభూమి కమిటీల అరాచకాలతో ప్రజలకు నష్టం


వృద్ధులతో మాట్లాడుతున్న బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి -ఈపూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జన్మభూమి కమిటీల జోక్యంతో అర్హులకు అన్యాయం చేస్తూ పేదప్రజలను మోసం చేస్తున్నారని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు. మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమానికి హాజరైన బొల్లా ప్రజలనుదేశించి మాట్లాడుతూ గ్రామాల్లో జన్మభూమి కమిటీ సభ్యుల అరాచకం పెరిగిపోయిందన్నారు. పథకాల ఎంపికలో అవకతవకలు జరిగి నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ పేరుతో టిడిపి రైతులను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలకు అర్హులైనప్పటికీ జన్మభూమి కమిటీల పేరుతో వైసిపి చెందిన వారికి సంక్షేమ ఫలాలను అందకుండా స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన టిడిపికి చెందిన కార్యకర్తలు 50 కుటుంబాలు బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో చెన్నారావు, మూలే పెద్దిరెడ్డి, ఇనుముల ఏడుకొండలరెడ్డి, ఓబులశెట్టి రామస్వామి, మూలే వెంకటేశ్వరరెడ్డి, చిలకల ఇస్మాయిల్, పాపయ్య, సత్యానందం, ఆశీర్వాదం, శివ, సిహెచ్. వెంకయ్య, పిచ్చయ్య, ఎస్. బుచ్చయ్య, గోనుగుంట్ల హనుమయ్య, ఆదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిన్నబ్బాయి, స్వర్ణాల వెంకట్రావు, గోవిందు నాయక్, చెన్నయ్య, రామయ్య, లక్ష్మయ్య, రాఘవయ్య పాల్గొన్నారు.

'తిరుమల'లో వ్యక్తిత్వ వికాశంపై అవగాహన

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

గురువుల పట్ల, తల్లిదండ్రుల పట్ల గౌరవ భావంతో ఉంటూ వారి కలలను నిజం చేసుకోవాలని ప్రముఖ నవల రచయిత, సినీ ఆర్టిస్ట్, డైరెక్టర్ యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. స్థానిక జొన్నలగడ్డలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల్లో బుధవారం యాక్సిస్ బ్యాంక్ వారి సౌజన్యంతో వ్యక్తిత్వ వికాశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యండమూరి వీరేంద్రనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 300 మంది ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాశం ఆవశ్యకతను, ఔన్నత్యాన్ని వివరించారు. సుమారు 3గంటల పాటు తనదైన శైలిలో విద్యార్థులను ఉల్లాసపరచి ప్రోత్సహించారు. విద్యార్థులకు అన్ని అంశాలు పూర్తి అయ్యేలా వివిధ ఆటలు ఆడించి ధ్యానం చేయించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్‌సు బహుకరించారు. మొదటి


సమావేశంలో పాల్గొన్న యండమూరి వీరేంద్రనాథ్

స్థానంలో నిలిచిన విద్యార్థినికి బంగారు పతకం బహుకరించారు. విద్యార్థులకు కీర్తి, పట్టుదల, నిజాయతీ అనే అంశాలపై చక్కటి ఉదాహరణలు ఇచ్చి వారిని సంతోషపరిచారు. సమాజంలో అవినీతిని ఎలా పాలద్రోలవచ్చో తెలియపరచి, మంచి ఇంజినీర్లుగా నిలబడటానికి కావల్సిన విషయాలను విశధీకరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ వై.నారాయణ, యాక్సిస్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ సురేష్, నరసరావుపేట బ్రాంచ్ మేనేజర్ పవన్ మహేష్, విద్యార్థులు, ఫ్యాకల్టీ, తిరుమల మేనేజ్‌మెంట్ పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

విద్యార్థులు సామాజిక సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నం గురవమ్మ కృష్ణమూర్తి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు అన్నం సత్యనారాయణ సూచించారు. సత్తెనపల్లి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు నందిగం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు బుధవారం చేపట్టారు. సేవా శిబిరాన్ని డిగ్రీ కాలేజ్ పాలకవర్గ అధ్యక్షులు అన్నం సత్యనారాయణ ప్రారంభించారు. హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామిశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమనాథ్, సర్పంచ్ చెంబేటి బొల్లయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆళ్ల సాంబయ్య, ఎంపిటిసిలు మక్కెన సుజాత మృత్యుంజయరావు, బక్కా


హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న కళాశాల పాలకవర్గ, తదితరులు

జ్యోతి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత దుర్గ ప్రహ్లాద, గ్రామపెద్దలు, ప్రోగ్రాం ఆఫీసర్ అంబటి సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వినుకొండలో క్రాంతి దంతవైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి -వినుకొండ

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్యశాలను వైద్య విధానపరిషత్ సభ్యులు డాక్టర్ గోగినేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో సిద్ధార్థ డెంటల్ కాలేజీలో విశేష అనుభవం సాధించిన వైద్యులతో వినుకొండ ప్రాంతంలో దంత వైద్యశాల ఏర్పాటు చేయటం వల్ల మెరుగైన దంత వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. అధునాతన పరికరాలతో వైద్యశాలను ఏర్పాటు చేయటం ఆనందదాయకం అన్నారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.


వైద్యశాలను ప్రారంభిస్తున్న డాక్టర్ సాంబశివరావు


ఫ్లాష్ మాబ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఈశ్వర్ ఫెస్ట్-2018 లో ఫ్లాష్‌మాబ్

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

ఈశ్వర్ ఫెస్ట్ -2018 కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదిన రంగోళి ముగ్గుల పోటీలు, డాన్స్ పోటీలు, లఘు చిత్రాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తిరావుఖోకలే బుధవారం తెలిపారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి వివిధ రకాల తినుబండారాలు స్టాల్స్, గేమ్స్ స్టాల్స్, ఎంటర్టైన్మెంట్ స్టాల్స్‌ను విద్యార్థులు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కరీంమొహిద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 6వ తేదిన నిర్వహించబోయే జాతీయ స్థాయి టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్‌కు ముఖ్య అతిథిగా కెఎల్ యూనివర్శిటీ డైరెక్టర్ డాక్టర్ వై.హనుమంతరావు పాల్గొననున్నట్లు డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్ తెలిపారు. ఈశ్వర్ ఫెస్ట్ -2018 కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్, పల్నాడ్ బస్టాండ్, మోర్ సెంటర్‌లలో ఫ్లాష్ మాబ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి హెచ్ఎంగా కేతావత్ మంగ్లా

ప్రజాశక్తి-విజయపురిసౌత్



స్థానిక ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎంగా కేతావత్ మంగ్లా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన పందిరి వెంకటేశ్వర్లు పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న కేతావత్ మంగ్లాను ఇన్‌చార్జిగా నియమించారు. ఇదే పాఠశాల్లో చదివి ఇక్కడే టీచర్‌గా పనిచేస్తూ ఇప్పుడు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని, పాఠశాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన అన్నారు. బాధ్యతలు స్వీకరించిన మంగ్లాను బోధన బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండల కేంద్రమైన రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మొండితోక రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ఈ మెటీరియల్ మార్చిలో జరగబోయే చివరి పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, సర్పంచ్ చినకోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి రామారావు

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు
గురువారం
4 జనవరి 2018

ఆకట్టుకుంటున్న పుస్తక ప్రదర్శన





'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

పిల్లల పెంపకం ఒక కళ అని, తల్లిదండ్రులు, పిల్లలపై తమ అభిప్రాయాలను రుద్దకుండా వారిని స్వేచ్ఛగా ఉండనివ్వాలని రాష్ట్ర యువజన, క్రీడల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో జరుగుతున్న పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సివి సాహిత్య వేదికపై 'పిల్లల పెంపకం ఒక కళ' అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఉండాల్సిన పుస్తకం పిల్లల పెంపకం ఒక కళ పుస్తకం అన్నారు. నేడు తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రద్దుకుండా చక్కగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండాలని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, ప్రముఖ పిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల విశాల్‌లు సంయుక్తంగా కలిసి రచించారు. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల పెంపకంలో చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. నిజంగా పిల్లల పెంపకం అనేది ఒక కళ అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను అతి గారాబం చేయకూడదని పేర్కొన్నారు. చిన్నప్పుడు తనను అతి గారాబం చేశారని, ఆ కారణంగానే 6వ తరగతి, 7వ తరగతి తప్పినట్లు చెప్పారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గారాబం చేయకుండా జాగ్రత్తగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, డాక్టర్ విశాల్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవ్‌లో నేడు ...

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 29వ పుస్తక మహోత్సవ్‌లో భాగంగా గురువారం నాల్గో రోజు పుస్తక ప్రియుల పాదయాత్ర జరుగనుంది. ఈ కార్యక్రమం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నుండి స్వరాజ్య మైదాన్‌లోని పుస్తక మహోత్సవ్ వరకు జరుగుతుంది. పుస్తక ప్రియుల పాదయాత్రను సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి భూమా అఖిల ప్రియ జెండా ఊపి ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకట నారాయణ పాల్గొంటారు.

- సాయంత్రం 6.30 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ టాక్‌షో ఉంటుంది.
- రాత్రి 8 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై ' సోర్సెస్ ఆఫ్ హిస్టరీ తెలుగు ' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శాసన సభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వక్తలుగా వకుళాభరణం రామకృష్ణ, కె.రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొంటారు. (ప్రజాశక్తి - విజయవాడ అర్బన్)



'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



తెలుగు భాష చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ

తెలుగుభాష ఔనత్యాన్ని యువతకు తెలియజేయాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

తెలుగులో మంచి మంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలుగు భాష ఔన్నత్యాన్ని నేటి యువతరానికి తెలియ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉండాలని తెలుగుభాషా చరిత్ర పుస్తకాన్ని రచించిన ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆచార్యులు వెలమల సిమ్మన్న తెలిపారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో స్వరాజ్యమైదాన్‌లో జరుగుతున్న 29వ పుస్తక మహోత్సవంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిమ్మన్న మాట్లాడుతూ 50 సంవత్సరాల కిందట తెలుగుభాషా చరిత్ర గురించి పుస్తకం వచ్చిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు మరో పుస్తకం రాలేదన్నారు. తెలుగుభాషా చరిత్ర గురించి ఆధునిక పుస్తకం రావాలనే ఉద్దేశంతో తాను తెలుగుభాషా చరిత్ర పుస్తకానికి నాంది పలికినట్లు తెలిపారు. 32 సంవత్సరాలుగా కృషి చేస్తూ రోజుకు 16 గంటలు కష్టపడుతూ నిరంతరం పనిచేస్తూ ఏడు ప్రింటింగ్‌లు చేసి ఎనిమిదో ప్రింటింగ్‌కు పుస్తకం అందించినట్లు తెలిపారు. తాను రాసిన తెలుగు భాషా చరిత్ర పుస్తకం ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి, ఉద్యోగార్థులకు, విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ఆంధ్రా విశ్వకళాపరిషత్తుకు అంకితమిస్తున్నట్లు తెలిపారు. పుస్తక రచనలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రా లయోలా కలాశాల రీడర్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుభాషకు సమగ్ర చరిత్రనందించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని సిమ్మన్న రాశారన్నారు. బదిరరాజు కృష్ణమూర్తి తొలిసారిగా రాసిన తెలుగుభాషా వికాసంలో కేవలం వ్యాసాలు మాత్రమే ఉన్నాయన్నారు. కాని సిమ్మన్న రాసిన తెలుగుభాషా చరిత్ర పుస్తకంలో తెలుగుభాషకు సంబంధించిన ఏ అంశము మిగలకుండా కూలంకుషంగా ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పుట్టా హరినాథరెడ్డి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు కెనాన్ డ్రీమ్ లాబ్-500 ఆవిష్కరణ

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

ఫొటోగ్రఫీ రంగంలో నేడు వస్తున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా నాణ్యమైన ఫోటోలను వినియోగదారులకు అందించే దిశగా తెలుగు రాష్ట్రాలలో ప్రప్రథమంగా కెనాన్ డ్రీమ్ లాబ్ –500ను ఆవిష్కరించనున్నట్లు ఆకృతి ప్రిన్‌టెక్స్ ఇండియా లిమిటెడ్ మానేజింగ్ డైరెక్టర్ పి.సాంబశివరావు తెలిపారు. గాంధీగనర్‌లోని ఆకృతి స్టూడియో ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీపై అవగాహన కలిగించేందుకు రెండు రోజుల పాటు వర్క్‌షాపును నిర్వహించనున్నట్లు చెప్పారు. వి.మధుసూధనరెడ్డి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఆకృతి గత ఆరు సంవత్సరాలుగా తమ సేవలను ఫోటోగ్రఫీ రంగంలో సేవలను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు ప్రధానంగా తమ ఈ నూతన పరిజ్ఞానాన్ని నేడు రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దేవినేని అవినాష్, కార్పోరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో శివకుమార్ పాల్గొన్నారు.

భావన సాహితీ వేదిక

సాహిత్య సంపదను కాపాడుకుందాం !



కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న అతిథులు

త్వరలో రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు
ఐఏఎస్ అధికారి ఎల్‌వి.సుబ్రహ్మణ్యం



సభలో మాట్లాడుతున్న మాశర్మ

ప్రజాశక్తి–కార్పొరేషన్

తెలుగు సాహిత్య సాహితీ సంపదను కాపాడుకుందామని, కాపాడుకోలేకపోవడం ఎంతో నష్టదాయకమని అని సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మోదుగుల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన కొప్పవరపు కవుల సాహితీ సర్వస్వం(శ్రీం)ని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు డాక్టర్ బేతవోలు రామబ్రహ్మం, సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎల్వీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కొప్పవరపు కవులు సాహిత్య అమృతంను పొంగించారన్నారు. నేడు తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియం వైపు మరల్చడం బాదాకరం అని తెలిపారు. మాశర్మ సేకరించిన కొప్పవరపు కవులు పద్యాలు తెలుగు నాట భవిష్యత్‌కి సాహిత్య మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయంను స్థాపించనున్నదని అందుకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న మరుగునపడిన సాహిత్యాన్ని వెలుగులోకి తేవడానికి అందరూ కలిసి రావాలన్నారు. ఈ సంవత్సరం ను ముఖ్యమంత్రి తెలుగుభాషా పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించడం సంతోషమన్నా రు. కొప్పరపు కవుల సాహిత్యాన్ని సేకరించి, ముద్రించిన వారి మనుమడు, కొప్పరపు కవుల కళాపీఠం వ్యవస్థాపకులు మాశర్మ మాట్లాడుతూ తెలుగు నాట తిరుపతి వెంకట కవులు, కొప్పరపు కవులు తెలుగు పద్య రంగాన్ని అంబారీపై ఊరేగించారని తెలిపారు. 2002లో కొప్పరపు కవులు కళాపీఠం స్థాపించి నేటికి సుమారు 1500 పద్యాలు సేకరించి, పుస్తక రూపం తెచ్చామన్నారు. అవధాన, కావ్య, శతక పద్యాలలో విశేష ప్రతిభ కల్గి, గంటకు సుమారు 500లకు పైగా పద్యాలను అసువుగా చెప్పగలిగిన కొప్పరపు కవులు నాడు రికార్డ్ సదుపాయం లేకపోవడంతో వారి పద్యాలు అధిక భాగం అందుబాటులో లేవన్నారు. వేగంగా, రసాత్మకంగా పద్యాలు చెప్పిన అతి కొద్ది మందిలో వీరు మొదటి వారన్నారు. తెలుగు సాహిత్యానికి వన్నెలద్దిన కవుల సాహిత్యాన్ని గుంటూరులో ఆవిష్కరించడానికి విశేష కృషి చేసిన సంస్కృతి సంస్థ అధ్యక్షులు ఎస్.బాలచందర్‌కి ధన్యవాదాలు తెలిపారు.



తెగారం నాటకంలో ఓ భాగం

మూఢనమ్మకాల ప్రమాదంను చూపిన 'తెగారం'

సమాజంలో మూఢనమ్మకాలు విజృంభిస్తే ఎంతటి ప్రమాదం ఏర్పడుతుందో తెగారం నాటకం కళ్లకు కట్టింది. పెద్దింటి అశోక్‌కుమార్ రచించి, డాక్టర్ మల్లేష్ బాలాష్ట్ దర్శకత్వంలో జాబిలి కల్చరల్ సొసైటీ, నిజామాబాద్ కళాకారులు ప్రదర్శించారు. మూఢనమ్మకాలు సమాజంలో ముదిరితే తాము మూఢత్వంలో మునిగి పోవడంతో పాటుగా తోటి వారిని బలులు పేరుతో చంపుకునే దుర్మార్గాలు పెరుగుతాయని, వాటిని చైతన్యంతో ఎదుర్కోవాలని నాటకం తెలియచెపుతుంది.

పుస్తక సమీక్ష

ఎదలోతుల్లో...



సమాజంలో జరిగే మంచి, చెడు సంఘటనలకు మనుషులు ఎవరి స్పందనని వాళ్లు అప్పటికి తెలియజేసి ఆ తరువాత వదిలేసి తమ పనిలో పడిపోతారు. కాని కవులూ, రచయితలూ సమాజం పట్ల బాధ్యతగా ఆలోచించే వాళ్లూ అలా వదిలేయరు. అలా వదిలేస్తే వాళ్ళు కవులూ, రచయితలూ, మనసున్న మనుషులూ కారు, కాలేరు. ఆ సంఘటన తాలుకు స్పందన 'ఎదలోతుల్లో' ప్రకంపిస్తూ ఉంటుంది. ఆ ప్రకంపన ఉధృతమై గుండె చెరువు గట్టు తెంచుకొని అక్షర ప్రవాహమై ఊరిమీద పడుతుంద. నీటి చెరువుకు గండి పడితే నష్టం. గుండె చెరువుకు గట్టు తెగితే ఇష్టం, ఉపయోగం.

డాక్టర్ వంగిపురపు శారదాదేవి 'ఎదలోతుల్లో' ప్రేమ ప్రకంపనాలు, ఆవేదన ప్రకంపనాలు నువ్వా నేనా అన్నట్లు, పోటి పడుతున్నట్టు ఒకపక్క సున్నితమైన భావ వ్యక్తీకరణ, మరొకపక్క వ్యంగ్యపూరిత ఆవేదనను ఎంతో ఆర్తిగా, చమత్కారంగా అక్షరీకరించి పాఠకుల ఎదలను కదిలించారు.

పిల్లలను రెక్కల కింద పొదుపుకునే కోడి, దూడను నాకుతున్నా ఆవు, పిల్లలకు మేతనందిస్తున్న కాని, దేన్ని చూసినా అమ్మ గుర్తుకొస్తుందంటారు. 'మలిపొద్దు సంజెల్లో' అస్తమించే సూర్యుళ్లు, ఆప్యాయంతకై తపించే అభాగ్యులు వృద్ధులు అంటూ వృద్ధుల దీనావస్థలను తెలియచేశారు. ఆడపిల్ల అబలగా ఉన్నపుడే గౌరవం,రక్షణ బాగున్నట్లుంది. సబలగా అన్నింటా సమానమంటూ, ఆ అన్నింటా ఆధిపత్యాన్ని, ఆఘాయిత్యాన్ని ఎదుర్కొంటున్న నేటి స్త్రీ అబలా?సబలా? అన్న ప్రశ్నకు సమాధానం కరువవుతుంది. 'తెలుగు సంస్కృతి' కవిత చదివితే తెలుగు వాళ్ళం ఏం కోల్పోతున్నామో తెలుస్తుంది.

అచ్చం మీ అమ్మలాగా అందరూ తమ పిల్లల్ని పెంచితే బాగుంటుంది అంటూ దూరమైన స్నేహితుడిని తలుచుకుంటూ ప్రసవ వేదనతో మరణానికి చేరువైన మనసు పలికే మాటలకు ఎద కదిలిపోతుంది. 'మనం సంపన్నులమై పోయాం, ఆత్మీయతులు, ప్రేమలు కొనేంతగా' అనే కవిత సంపాదన కోసం ఉచితంగా లభించే వాటిని వ్యాపార వస్తువులుగా మార్చిన వైనాన్నీ తెలుపుతుంది. 'ఆడపిల్లనని చెత్తకుండీలో నన్ను పారేసిన ఓ అమ్మా, నేను పెద్దయ్యాను, నీకు అండగా ఉంటాను, ఇంకొకరిని నీలా నాలా కానివ్వను' అంటూ స్త్రీ లోకానికి ధైర్యాన్నిస్తుంది. పని చేయని సోమరులకు తమ శరీరంలోని అవయవాల నిరంతరం శ్రమను గుర్తుచేస్తూ బుద్ధి తెచ్చుకోమంటుంది.

చదివే వాళ్ల మనసు ఆర్ద్రతతో కదలాలంటే వ్రాసేవాళ్ల హృదయం ఎంత వేదనను అనుభవిస్తుందో ఎన్ని నిద్రలేని రాత్రులు, ఎన్ని ఉలికిపాటులకు గురైందో, ఎన్ని సార్లు కళ్ళు చెమర్చి ఉంటాయో. ఇష్టమైన వ్యక్తి పట్ల ప్రేమను, సమాజం పట్ల బాధ్యతను సరైన రీతిలో మంచి పదజాలం చక్కని బావుకతతో పాఠకుల ఎదలలో కదలిక సృష్టించారు శారదాదేవి. ఈ పుస్తకం చదివిన వాళ్ళకు అది తెలుస్తుంది. అందరూ తప్పక చదవండి. సమాజం పట్ల ఉండాల్సిన బాధ్యతపై అవగాహన పెరుగుతుంది.

నానా

రచయిత పరిచయం

పేరు	:	డాక్టర్ వంగిపురపు శారదాదేవి
తల్లిదండ్రులు	:	రేవతి సరస్వతి, శ్రీనివాసులు
వృత్తి	:	ఆంగ్ల ఉపాధ్యాయురాలు
ప్రవృత్తి	:	సాహిత్య రచన
స్వస్థలం	:	గుంటూరు



డాక్టర్ వంగిపురపు శారదాదేవి వృత్తిరీత్యా ఇంగ్లీషు టీచరు అయినప్పటికీ తెలుగు భాషపై అభిమానం, మంచి పట్టు కలిగిన వ్యక్తి. ఆవిడ కవితలు చదువుతుంటే ఆ విషయం అర్థమవుతుంది. డాక్టర్ సి.నారాయణరెడ్డి గారు, రాష్ట్ర సమాచార కమిషనర్ పి. విజయబాబు ఆమెను అభినందిస్తూ ఆమె తొలి కవితా సంపుటికి ముందు మాటను రాసారంటే ఆవిడ తెలుగు తనాన్ని గుర్తించవచ్చు. ఎప్పుడూ సరదాగా, ఛలాకీగా అందరినీ పలకరిస్తూ, నవ్విస్తూ ఉంటారు. మంచి వ్యాఖ్యాత కూడా.

తన తొలి కవితా సంపుటితోనే సాహితీలోకంలోని పెద్దల అభిమానాన్ని చూరగొన్న శారదాదేవి తెలుగుదనాన్ని నిలబెడుతూ సమాజానికి సందేశమిచ్చే కవితలు రాసినందుకు అభినందిస్తూ మరిన్ని మంచి రచనలతో సాహిత్య లోకంలో మంచి స్థానాన్ని ఏర్పరుచుకోవాలని ఆకాంక్షిద్దాం.

భావన సాహితీ వేదిక
(ప్రతి గురువారం పేజీ మీకోసం)

జిల్లాలో ఉన్న రచయితలు, కవులు, కళాకారుల భావాల వ్యక్తీకరణకు (నిబంధనలకు లోబడి) ప్రజాశక్తి వేదిక కల్పిస్తుంది. ఆసక్తి ఉన్న వారి నుండి సామాజిక నేపథ్యమున్న పుస్తక సమీక్షలు, రచయిత పరిచయం, సాంస్కృతిక సమీక్షలు, కళాకారుల మనోగతం ప్రచురణకు ఆహ్వానిస్తున్నాము.

ప్రకటన

చిరునామా

ప్రజాశక్తి జిల్లా కార్యాలయం
డొ.నెం: 5–19–32, 2/18
బ్రాడీపేట, గుంటూరు.
మెయిల్
bhavanasahithivedika@gmail.com
ఫోన్: 9490099225

జనాన్ని రోడ్లపై తిరగనివ్వరా?

జన్మభూమి-మాఊరు గ్రామసభలో రాజధాని రోడ్డునిర్మాణ సంస్థ ప్రతినిధిపై స్పెషలాఫీసర్ తీవ్ర ఆగ్రహం

ప్రజాశక్తి-తుళ్ళూరు

'ప్రజల తాగునీటికోసం ఏర్పాటుచేసిన మంచినీటి పైపులను టిప్పర్లతో పగలగొడతారా? పశువులను, విద్యుత్ స్థంభాలను ఇష్టారాజ్యంగా పడగొట్టేసి వెళ్ళిపోతారా? మీ మీద కేసు ఉందన్న సంగతైనా తెలుసా' అంటూ రాజధాని రోడ్ల నిర్మాణ సంస్థ గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన లైజనింగ్ ఆఫీసర్ నాగరాజుపై 'జన్మభూమి-మాఊరు' స్పెషలాఫీసర్ నరసింహులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండలంలోని ఐనవోలులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొందరు మాట్లాడుతూ గ్రామంలో గ్రామీణ మంచినీటి పథకం కింద మంచినీరు సరఫరా కోసం ఏర్పాటుచేసిన పైపులను గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన టిప్పర్ల రాకపోకల కారణంగా పగిలిపోయాయని, ఈ వ్యవహారంపై పోలీసు కేసు కూడా ఉందని చెప్పారు. అయినా రోడ్ల నిర్మాణ సంస్థలు ఏమాత్రం ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. రోడ్లపై అతివేగంగా భారీ వాహనాల రాకపోకలు సాగుతున్నాయని రోడ్ల మీదకు రావాలంటే భయమేస్తుందని జనం మాట్లాడటంతో స్పందించిన స్పెషలాఫీసర్ గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధిని అక్కడకు పిలిపించి ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కూడా రోడ్ల నిర్మాణ సంస్థల వ్యవహారశైలిని తప్పుబట్టారు. వాహనాల రాకపోకలు, వీధి పోటు ప్లాట్ల సమస్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, విద్యుత్ మీటర్ల మంజూరు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వంటి పలు సమస్యలను ఎంపిటిసి పోతురాజు శ్రీనివాసరావు, సర్పంచ్ వలపర్ల జ్ఞానానందం, మాజీ సర్పంచ్ పాలకాయల సుబ్బారావు అధికారుల, ప్రజా ప్రతినిధుల ముందు ప్రస్తావించారు. కార్యక్రమంలో సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్ టి.సునీతరాణి,ఎంపీడీవో జె.మోహనరావు, ఎంపిపి వడ్లమూడి పద్మలత, జడ్పీటీసీ నరేంద్రబాబు, ఏఎంసీ ఛైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్ లైజనింగ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్పెషలాఫీసర్



బస్‌బేని పరిశీలిస్తున్న కలెక్టర్, కమిషనర్

రాజధాని స్థాయిలో అభివృద్ధి

కలెక్టర్ కోన శశిధర్

ప్రజాశక్తి-కార్పొరేషన్: గుంటూరు నగరం రాజధాని స్థాయికి తగిన విధంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి కోన శశిధర్ తెలిపారు. కలెక్టర్ బుధవారం లక్ష్మీపురం మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బస్‌బేని కమిషనర్ చల్లా అనురాధతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతంగా బస్‌బే ఉందన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ విధానంలో భవాని యాడ్స్ నిర్మించిన బస్‌బే నిర్వహణ 5 సంవత్సరాలు నిర్మాణ సంస్థే పర్యవేక్షిస్తుందన్నారు. దేశంలో తొలిసారిగా పైలెట్ ప్రాజెక్ట్‌గా గుంటూరులో నిర్మించిన బస్‌బే విజయవంతం అయిందని దీనిని నమూనాగా జిల్లాలో మరో 50 బస్టాండ్లు నిర్మిస్తామన్నారు. ఇందులో ఉచిత వైఫై, ఏసి సౌకర్యం ఉందన్నారు. ఏటిఎం, మరుగుదొడ్లని కూడా ఏర్పాటు చేశారన్నారు. ఇందులో ప్రదర్శించే డిస్‌ప్లే యాడ్స్‌లలో ప్రభుత్వ, జిఎంసి ప్రకటనలు కూడా ఉంటాయని తెలిపారు.

చుట్టుగుంటలోని పున్నయ్య, శంకర్‌ల భవన్ కూల్చివేత

గుంటూరు నగరంలోని కూడళ్ల అభివృద్ధిలో భాగంగా చుట్టుగుంట వద్ద ఉన్న అంగడి పున్నయ్య, శంకర్‌ల భవనంను బుధవారం పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగించారు. సుమారు 350 చదరపు అడుగుల స్థల విస్తీర్ణం కల్గిన ఈ భవనాన్ని సదరు యాజమాన్యంతో అనేక దఫాలుగా చర్చించి, వారికి ప్రత్యామ్నాయం చూపే షరతులతో తొలగించామని అసిస్టెంట్ సిటి ప్లానర్లు హరిజానాయక్ తెలిపారు.

వ్యవసాయానికి డిజిటల్ టెక్నాలజీ

ప్రజాశక్తి - తాడికొండ

ప్రెసిషన్ వ్యవసాయం, విలువల జోడింపుకు డిజిటల్ ఇంజినీరింగ్ టెక్నాలజీపై జాతీయ సమావేశం బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల నందు ఫిబ్రవరి 26, 27 తేదీల్లో నిర్వహించనున్నారని దానికి సంబంధించిన కరపత్రాలు వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వి.దామోదర్‌నాయుడు బుధవారం ఆవిష్కరించారు.

'జన్మభూమి'లో మిన్నంటిన నిరసనలు



సమస్యలపై నినదిస్తున్న సిపిఎం నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి - తాడేపల్లి

బుధవారం తాడేపల్లి మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో నిర్వహించిన జన్మభూమి సభలో పెద్దఎత్తున నిరసనలు మిన్నంటాయి. తెలుగుదేశం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కాపు కార్పోరేషన్ ఛైర్మన్ రామానుజయంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పేదల ఇళ్ల సమస్య తేలేంతవరకు జన్మభూమి జరగనివ్వబోమని సిపిఎం నాయకులు వేదిక ముందు బైఠాయించారు. పుష్కరాల సందర్భంగా ఉన్న ఇళ్లను తొలగించి, వెంటనే ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన అధికారులు 18 నెలలు గడిచినా నేటికి ఇచ్చిన హామీని నెరవేర్చలేదని సిపిఎం నాయకులు, నిర్వాసితులు ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. బోటు యార్డు వద్ద ఉండవల్లి కరకట్టకు వెళ్లేదారిలో తమకు కేటాయించిన స్థలాల్లో మౌలిక సౌకర్యాలు ఇంతవరకు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అవి ఎంతమాత్రం నివాసయోగ్యంగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 2 గంటలపాటు సిపిఎం నాయకులు, పేదల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న మున్సిపల్ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి తమది పోరపాటేనని, రాజధానిలో ప్రభుత్వం ఇళ్ళు నిర్మించి ఇస్తుందని, అప్పటివరకు ఓపిక పట్టాలని శాంతింపచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ పట్టణ కార్యదర్శులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, జుంజు ప్రవీణ్‌బాబు, కె.వెంకటయ్య, బి.భాగ్యలక్ష్మి, టివి.భాస్కరరెడ్డిలతోపాటు సీతానగరం అభివృద్ధి కమిటీ సభ్యులు కుంభాకన్నారావు, స్థానిక వార్డు కౌన్సిలర్ ఇట్టా భాస్కర్, ఛైర్ పర్సన్ కె.మహలక్ష్మి, వైస్‌ఛైర్మన్ డి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే 19, 21 వార్డుల్లో కూడా జన్మభూమి సభలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో సిపిఎం నాయకులు అర్జీలు సమర్పించారు. సీడ్ యాక్సెస్‌రోడ్డు నిర్మాణం సందర్భంగా ఇళ్ళు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. ఆయా సభల్లో సిపిఎం నాయకులు కొట్టే కరుణాకరరావు, నారిన నాగేశ్వరరావు, బొబ్బిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

పెనుమాక ఘటనపై మంగళగిరి కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే ఆర్‌కె

తాడేపల్లి : సీడ్‌క్యాపిటల్ పరిధిలోని పెనుమాక సీడ్ యాక్సెస్ రోడ్డు, భూసేకరణ అవగాహనా సదస్సులో సంవత్సరం క్రితం చోటుచేసుకున్న ఘటనలో సిఆర్‌డిఎ అధికారులు నమోదుచేసిన కేసు విచారణకు మంగళగిరి శాసన సభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి బుధవారం మంగళగిరి కోర్టుకు హాజరయ్యారు. ప్రభుత్వ అధికారులు ఆరోజు సభలో ప్రజాప్రతినిధులు, రైతులు, న్యాయవాదులు అడిగిన ఏ ప్రశ్నకి సమాధానం చెప్పని నేపథ్యంలో ఆగ్రహానికి గురైన రైతులు కూర్చున్న కుర్చీలను విసిరివేశారు. దీనికి సంబంధించి స్థానిక శాసనసభ్యులు ఆర్‌కెతోపాటు పెనుమాకకు చెందిన 10 మంది రైతులపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. కేసు విచారణ నిమిత్తం శుక్రవారం ఎమ్మెల్యే మంగళగిరి కోర్టుకు హాజరయ్యారు.

ప్రజల గొంతుకకు టిడిపి నాయకుల అడ్డుకట్ట

జన్మభూమి సభలో కెవిపిఎస్ నాయకుడిని అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-తుళ్ళూరు

ప్రజాసమస్యలను ప్రస్తావించిన కెవిపిఎస్ నాయకుడిని టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండలంలోని మల్కాపురంలో బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి కాపు రమేష్ రేషన్‌కార్డులు, పింఛన్లతో పాటు కాలనీలో కొత్తగా నిర్మించిన రోడ్లకు సంబంధించిన డ్రైనేజీ విధానాన్ని ప్రస్తావించారు. గతంలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి విషయం ఏం జేశారో చెప్పాలని ప్రశ్నించారు. దీంతో టిడిపి కార్యకర్తలు గోచిపాత నాగరాజు, శ్రీను రమేష్‌ను అడ్డుకున్నారు. సభ నిర్వహణకు అడ్డుతున్నావంటూ వాదనకు దిగారు. కార్యక్రమం నుంచి వెళ్ళిపోవాలంటూ హూంకరించారు. దీంతో రమేష్ తాను ప్రజల సమస్యలను మాత్రమే ప్రస్తావిస్తున్నానని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్నారు. అనంతరం పలు సమస్యలపై తహశీల్దార్ ఎం.పూర్ణచంద్రరావు, సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్ కె.ఉమారాణిలకు వినతిపత్రం అందజేశారు.

సిపిఎం ఖండన

మల్కాపురంలో నిర్వహించిన జన్మభూమి సభలో ప్రజల సమస్యలను ప్రస్తావిస్తున్న కెవిపిఎస్ నాయకులు కాపు రమేష్‌ను టిడిపి కార్యకర్తలు అడ్డుకోవడాన్ని సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి ఒక ప్రకటనలో ఖండించారు. జన్మభూమి సభలు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకా, ప్రశ్నించేవారిపై దాడులకు దిగడానికా అని ప్రశ్నించారు. మంగళగిరిలోనూ అధికారపార్టీ గూండాలు ప్రజల తరపున మాట్లాడిన సిపిఎం నాయకులు ఎస్ఎస్ చెంగయ్యపై దాడికి దిగారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చర్యలను మానుకోవాలని లేదంటే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. జన్మభూమి సభల్లో టిడిపి నాయకుల జోక్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల పక్షాన సిపిఎం ఎప్పుడూ ముందుంటుందని, అడ్డుకోవాలని చూడడం తగదని అన్నారు.

ప్రజల సమస్యలు తీర్చడంకోసమే 'జన్మభూమి'

జడ్పీటిసి డి.శైలజారాణి

ప్రజాశక్తి - తాడేపల్లి

బుధవారం తాడేపల్లి మండలంలోని గుండిమెడ గ్రామంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ కాసరనేని లలిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రూరల్ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, జడ్పీటిసి డి.శైలజారాణి, ప్రభుత్వ అధికారులు మాట్లాడారు. ప్రజల సమస్యలు తీర్చడానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యలుంటే తెలపాలని కోరారు. వివిధ పథకాల ద్వారా లబ్దిపొందడానికి దరఖాస్తులు పెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకటప్పారెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబ మహిళ వితంతు పింఛన్ కోసం సంవత్సరాల నుంచీ దరఖాస్తు చేస్తున్నప్పటికీ రావడంలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో వికలాంగుడు తన సమస్య పరిష్కారం కావడంలేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సభలో ఎంపిపి కత్తిక రాజ్యలక్ష్మి రాఘవరావు, ఎంపిటిసి పి.కృష్ణమూర్తి, ఎంపిడిఒ బాలునాయక్, తహశీల్దార్ పద్మనాభుడు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ రమేష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గుండిమెడలో లబ్దిదారులకు బాండ్లు పంపిణీచేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కుల వ్యవస్థ నిర్మూనలకు పాటు పడిన ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుంతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపారాణి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక వికెఆర్ కళాశాలలో ఐద్వా ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.

ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే...

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వరూపరాణి

ప్రజాశక్తి-గన్నవరం

కుల వ్యవస్థ నిర్మూనలకు పాటు పడిన ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుంతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపారాణి అన్నారు. దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక వికెఆర్ కళాశాలలో ఐద్వా ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కొడాలి రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వరూపారాణి మాట్లాడుతూ బ్రిటిషు పాలనలో సాగిన సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ధీశాలి అని కొనియాడారు. 1831లో జన్మించిన ఆమెకు సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలేతో బాల్య వివాహం చేశారని తెలిపారు. వివాహానంతరం సావిత్రిబాయికి విద్యాభ్యాసం చేసి ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించినట్లు చెప్పారు. కుల వ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజానీకం పట్ల ఆమె మనసులో ఆలోచనలను గుర్తించిన జ్యోతిరావు బాలికల పాఠశాల ప్రారంభించారన్నారు. ఆమె ప్రధానోపాధ్యాయనిగా బడి నడపడం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదని, దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నట్లు చెప్పారు. అయినా మనోధైర్యంతో ముందుకు సాగి ఆడపిల్లలను విద్యావంతులుగా తయారు చేసిందన్నారు. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం జీవితమంతాపాటు పద్దారన్నారు. అందుకే ఆమె చరిత్రలో ధృవతారగా వెలుగొందుతుందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ఆడవాళ్ల సమస్యలపై పోరాటాలు చేస్తున్నట్లు వివరించారు. సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు చట్టాలున్నా సక్రమంగా అమలు కాకపోవడంతో వివక్ష కొనసాగుతుందని తెలిపారు. దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. సామాజిక



సదస్సుకు హాజరైన మహిళలు, విద్యార్థినులు

చైతన్యంతో పోరాటం చేస్తేనే మహిళలకు రక్షణ ఉంటుందన్నారు. డాక్టర్ కొడాలి రాజేశ్వరి మాట్లాడుతూ ఆడ పిల్లలకు చదువు అవసరాన్ని ఆనాడే సావిత్రిబాయి గుర్తించి అందుకోసం పాటు పడటం గొప్ప విషయమన్నారు. ఆడది అబల కాదు సబల అని తన పోరాటాల ద్వారా నిరూపించిందన్నారు. కార్యక్రమంలో ఐద్వా గన్నవరం డివిజన్ కార్యదర్శి మల్లంపల్లి జయమ్మ, కళాశాల అధ్యాపకులు జ్యోతి భాస్కర్, అడవి రాణి పాల్గొన్నారు.

తక్షణ పరిష్కారానికే గ్రామసభలు : ఎంపిపి

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వచ్చిన సమస్యలు వీలైంత వరకు తక్షణం పరిష్కరించడానికే ముఖ్యమంత్రి గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు బాపులపాడు ఎంపిపి తుమ్మల కోమలి అన్నారు. బాపులపాడు మండలం కాకులపాడు,దంటగుంట్ల,తిప్పనగుంట,చిరివాడ గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో కొన్ని కొత్త రేషన్ కార్డులు,చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి. సత్యనారాయణ,ఎంపిడివో ఆర్. కేశవరెడ్డి,తహశీల్దారు కె. గోపాలకృష్ణ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెలగపూడి సరితకుమారి,కె. శ్రీనివాసరావు,కలపాల భీమయ్య,మండల లక్ష్మి,ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు వేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-ఉంగుటూరు

గ్రామాల్లో ఎవరైనా కోడిపందాలు వేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఉంగుటూరు ఎస్సై ఎ. సుబ్రమణ్యం తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కోడిపందాలు చట్టరీతా నేరం అన్నారు. మండల పరిధిలో ఎవరైనా చట్టాని విరుద్ధంగా పందాలు వేస్తే వారిపైకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు నిలిపడానికి ఎంపిడివో,తహశీల్దారు,మండల పశు వైద్యాధికారి,పోలీసులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం మండలంలోని గ్రామాల్లో పర్యటించి కోడిపందాలు ఎవరైనా వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో కోడిపందాలు కేసుల్లో ఉన్న పాత నేరస్తులను,అనుమానితులను బైండోవర్ చేస్తున్నట్లు వివరించారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

గుడివాడ : ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మూడు మునిసిపల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. బుధవారం స్థానిక ఎజికె మునిసిపల్ ఉన్నత పాఠశాలలో రూ. 50వేలు విలువగల పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలల్లో వాటర్ ఆర్‌వో ప్లాంట్, ఆటవస్తువులు, లైబ్రరీలో పుస్తకాలు ఏర్పాటు చేశారు. రెండు పాఠశాలలను హ్యాపీ స్కూల్స్‌గా తీర్చిదిద్దారు. గతంలోనే పార్కు స్కూల్‌లో స్టేజీ నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కామినేని విజయ, వల్లూరిపల్లి శారద, చార్టడ్ అధ్యక్షులు జి.రాధ, సభ్యులు గీతాప్రియదర్శిని, కె.ఉషారాణి, కస్తూరి, పుష్ప, పద్మజ, లక్ష్మి, శోభ, రజని పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న 'సాయి త్రిశక్తి నిలయం' పుస్తక స్టాల్

ప్రజాశక్తి - భవానీపురం

భవానీపురంలోని బొబ్బూరి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో 'సాయి త్రిశక్తి నిలయం' ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంటున్నట్లు సంస్థ నిర్వాహకులు కోనాల అచ్చిరెడ్డి బుధవారం తెలిపారు. బెంగుళూరుకు చెందిన "హ్యాండ్‌లూమ్ హ్యాండిక్రాఫ్ట్ ఫన్ - ఫెయిర్" సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచంలోని ఏడు వింతల నమూనాలతో, ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటల వరకూ 60 రోజులపాటు నగరవాసులను కనువిందు కలిగించే రీతిలో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సుమారు 200 రకాల స్టాల్స్‌ను తీర్చిదిద్దిన నేపథ్యంలో భవానీపురం హెచ్.బీ.కాలనీకి చెందిన ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త, సాయి త్రిశక్తి నిలయం వ్యవస్థాపకులు కోనాల అచ్చిరెడ్డి రచించిన వివిధ రకాల గ్రంథాలను 62వ నెంబర్ స్టాల్‌లో ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా అచ్చిరెడ్డి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరిలో పుస్తక పఠనం తగ్గిపోయిందని, ప్రతి ఒక్కరూ ఇంటర్‌నెట్, వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో కంప్యూటర్‌ల



ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన స్టాల్

ముందు గంటలకొద్దీ కూర్చుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాన్ని చదవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్టాల్‌ను సందర్శించి తమకు కావాల్సిన మంచి పుస్తకాలను కొనుగోలు చేసి విజ్ఞానాన్ని సముపార్జించాలని తెలిపారు.

ఉషారామలో భారీ జాతీయ పతాకం ఏర్పాటు

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలో భారీ జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ జీవిఎస్‌కెవి ప్రసాద్ తెలిపారు. సిఆర్‌డిఎ పరిధిలో ఇంత పెద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఇదే తొలిసారి. భవానీ ద్వీపంలో భారతదేశంలోనే ఎత్తైన స్థూపం ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకుని కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం ఈజెండాను స్థాపించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో 100 అడుగుల ఎత్తైన స్థంభం ఏర్పాటు చేసి దానిపై 30 అడుగుల పొడవు,20 అడుగుల వెడల్పుతో జాతీయ పతాకాన్ని సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఇది కళాశాల విద్యార్థుల్లోనే కాక జాతీయ రహదారిపై వెళ్ళే వాహనదారులు,ప్రయాణికుల్లో కూడా జాతీయ స్ఫూర్తిని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భారీ జాతీయ పతాకాన్ని కాకినాడ జెఎన్‌టియు వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ విఎస్ఎస్ కుమార్‌చే ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన శుక్రవారం ఉదయం గం. 9.15లకు ఆవిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం కళాశాల జాతీయస్థాయిలో నిర్వహించే యువజనోత్సవం యువర్‌ఫెస్ట్-2018ని ఆయన లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సిల్క్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛీఫ్ అడ్వయిజరీ డాక్టర్ పి. త్రిమూర్తి,ఐబిఎం కేరీర్ ఎడ్యుకేషన్ కంట్రీ చానల్ మేనేజర్ శీతల్ సోనీ ముఖ్యఅతిథిగా గ్రామసభల్లో పాల్గొంటారన్నారు.

మిగులు భూముల పంపిణీకి కృషి చేస్తున్నాం

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని

ప్రజాశక్తి-కైకలూరు

కొల్లేటిలంక గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయిన సర్కారు కాల్వపై పెద్దింటమ్మ వారధిని నిర్మించి తీరుతామని, తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిగులు భూములు కొల్లేరు పేదలకు, సొసైటీలకు పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్పష్టంచేశారు. కైకలూరు మండలం చటాకాయలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలను, మహిళలు వేసిన ముగ్గులను ఆయన వీక్షించారు. అంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకను, చంద్రన్న బీమా పత్రాలను మంత్రి కామినేని చేతుల మీదుగా అందించారు. అనంతరం సభలో మాట్లాడుతూ.. పేదలు సైతం సంతోషంగా పండుగ జరుపుకోవాలని, పండుగ నాడు వారు పస్తులుండకూడదన్న ఉద్దేశ్యంతో చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో గడచిన మూడున్నరేళ్లలో వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులను మెరుగుపరిచామని, వినూత్న పథకాలను ప్రవేశపెట్టామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న వారికి ఫించన్లు ఇస్తున్నామని, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఫీడర్ అంబులెన్స్‌ను ఏర్పాటుచేస్తున్నామన్నారు. గిరిజనులకు పౌష్టికాహారంతోపాటు మందులు కూడా అందజేస్తున్నామన్నారు. వీటితోపాటు చంద్రన్న సంచార చికిత్సలు, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రక్ష, మహాప్రస్థానం, 35 ఏళ్లు నిండిన మహిళలకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏడు రోజులు ఏడురంగులతో కూడిన బెడ్స్ షీట్స్ మారుస్తున్నామన్నారు. రక్త సేకరణ వాహనాలు, ఇ-ఔషధి, అధునాతన అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, 108, స్వస్థ విద్యావాహిన వంటి పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న జనరిక్ మందుల షాపులకు సహకారం అందిస్తున్నామని, కైకలూరులో 50 పడకల ఆసుపత్రి శరవేగంగా నిర్మాణం జరుపుకుంటోందన్నారు. కలిదిండి మండలం కోరుకొల్లు, కైకలూరు మండలంలోని సీతనపల్లి, ముదినేపల్లి మండలం ముదినేపల్లిలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కొల్లేటిలంక గ్రామాల ప్రజల చిరకాల వాంఛ సర్కారు కాల్వపై కొల్లేటి పెద్దింటమ్మ వారధి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పెద్దింటి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేయించామన్నారు. కొల్లేరులో 7500 ఎకరాల మిగులు భూములను పేదలకు, సొసైటీలకు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కైకలూరు మండలంలో రూ. 28 కోట్ల ఫించన్లు ఇస్తున్నామని, రూ. 10 కోట్ల స్వయం ఉపాధి రుణాలు ఇచ్చామని, రూ. 80కోట్ల మేర డ్వాక్రా మహిళలకు లింకేజీ రుణాలు అందించామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. చటాకాయలో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, ఇంటింటికి కుళాయి ఏర్పాటుచేస్తామని మంత్రి డా. కామినేని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన ఇరువురు విద్యార్థులను మంత్రి కామినేని శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, కైకలూరు ఎఎంసి చైర్మన్ సామర్ల శివకృష్ణ, వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అడివి కృష్ణమోహన్, మాజీ జెడ్పీటీసీ ముదునూరి సీతారామరాజు, కైకలూరు, మండవల్లి ఎంపిపిలు బండి సత్యవతి, సాకా జసింత, కైకలూరు జెడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, కైకలూరు, మండవల్లి మండల దేశం పార్టీ నాయకులు పెన్మెత్స త్రినాథరాజు, తలారి వెంకటస్వామి, దేశం నాయకులు పోలవరపు లక్ష్మీరాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులతో

రావిపాడులో ఆరోగ్య సూత్రాలపై ర్యాలీ

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పిపియస్.పాల్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రావిపాడులో ఎస్ఎస్ఎన్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్-4 వాలింటరి ప్రోగ్రాం అధికారి ఎస్.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహా భాగ్యం- ఆరోగ్య సూత్రాలు పాటిద్దాం అంటూ ప్లే కార్డులతో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కన్నెదార మానసరాజు మాట్లాడారు. కార్యక్రమంలో రావిపాడు పంచాయితీ సెక్రటరీ భార్గవ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న ఎమ్ఆర్పీఎస్ నాయకులు

ఎంఆర్‌పిఎస్ రిలే దీక్షలు


ప్రజాశక్తి-రొంపిచర్ల

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కలిపించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బుదాల బాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లి తమ డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించే చేవరకు మాదిగలు ఐక్యంగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సరికొండ వెంకటేశ్వరరాజు, కార్యదర్శి వెంకటపతి రాజు,బీసీ సంక్షేమ సంగం మండల నాయకులు సరికొండ తిమ్మరాజు ఎమ్ఆర్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి - ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

మహిళలు ఆర్థికంగా ఎదగాలని దీనికోసం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక కోటప్పకొండరోడ్డులో గల మర్రిపెద్దయ్య కాంప్లెక్స్‌లో బుధవారం నిర్వహించిన పియమ్‌కెవివై కౌషాల్ మేళ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రవీణ్ బిజినెస్ డవలప్‌మెంట్ అడ్వైజర్ కో ఆర్డినేటర్ రేపూడి కుమారి, సెంటర్ ఇన్‌ఛార్జి కడియం రమేష్‌బాబు సంయుక్తంగా నిర్వహించిన ఈ సభలో జెడ్‌పిటిసి నూరల్ అక్తాబ్, 8వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ సత్తార్, మాజీ సర్పంచ్ పొదిలి ఖాజా, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గోదా జాన్‌పాల్ పాల్గొన్నారు.



మహిళలకు సామాగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

సావిత్రిబాయి పూలే బాటలో నడవాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

సావిత్రీబాయిపూలే స్త్రీ విద్యకు పాటుపడ్డారని ఆ బాటలో విద్యార్థులు నడవాలని ఐద్వా నాయకురాలు సాదు వెంకాయమ్మ అన్నారు. బుధవారం కస్తూరిబా స్కూల్లో హేమలత అధ్యక్షతన సావిత్రీబాయిపూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. వెంకాయమ్మ మాట్లాడుతూ స్త్రీలు చదువుకోవడానికి తీవ్రమైన ఆటంకాలు ఉన్న రోజుల్లో మహిళ విద్యకోసం ఒక పాఠశాలను స్థాపించి ఉపాధ్యాయునిగా భోదించడం గొప్ప విషయమని అన్నారు. బాల్య వివాహం జరిగిన భర్త ప్రోత్సాహంతో చదువు నేర్చుకొని మహిళలకు విద్యను నేర్పించారన్నారు. చదువుకోవడం ద్వారా మహిళలు సమాజంలోని చెడును పారద్రోలడానికి అవకాశం ఉంటుందన్నారు. కుల దుర్హంకారం అణిచివేతలు తీవ్రంగా ఉన్నా వాటిని ఎదిరించి బాల్య వివాహాలను ఎదుర్కొని వితంతువు వివాహాలను జరిపించారన్నారు. విద్యార్థులు చదువుల్లో ముందుండి చదువురాని నిరక్షరాస్య మహిళలకు విద్య నేర్పించేందుకు నడుం బిగించాలన్నారు. ఐద్వా నాయకురాలు జమున మాట్లాడుతూ స్త్రీల హక్కులపై దాడి జరుగుతున్న రోజుల్లో 494ఎ చట్టం గృహ హింస నుండి మహిళలకు రక్షణ కోసం ఏర్పడిందని దానిని రక్షించుకునేందుకు ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ మహిళలు నాడు చదువులకు ప్రోత్సహించకపోయిన సావిత్రీ బాయిపూలే సేవ చేయడం అభినందనీయమ న్నారు.



వినుకొండలో సావిత్రీ బాయిపూలే చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న ఐద్వా నాయకులు



ఈపూరులో మాట్లాడుతున్న ఎంపిపి రాపర్ల అంజమ్మ



నరసరావుపేటలో మాట్లాడుతున్న ఎంపిపి రాపర్ల అంజమ్మ

కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల, శివపార్వతి పాల్గొన్నారు. భారతదేశంలో తొలి సంఘ సంస్కర్త సావిత్రీబాయిపూలే అని డివిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోదా రమేష్‌కుమార్ అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మాలమహానాడు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, అలెగ్జాండర్ సుధాకర్ హాజరై మాట్లాడారు.

ఈపూరు : స్థానిక కేజిబివి పాఠశాల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎంపిపి రాపర్ల అంజమ్మ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటిసి కన్నయ్య,ప్రత్యేకాధికారి కె.భారతి, ఉపాధ్యాయులు ఉమా లక్ష్మీ,భాస్కర్, లింగారావు, నాగరాజు,మండలపార్టీ అధ్యక్షులు రాపర్ల జగ్గారావు, అంగలూరు పీఏసియస్ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినుకొండ: సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర స్కూల్లో వేడుకలు ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.ఆర్ దేవి అన్నారు. నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జి.ఏసు, తిరుమలలక్ష్మీ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎస్. రామాంజనేయులు, నాసర్‌బీ, సుభాని మాష్టారు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి - నరసరావుపేట రూరల్

ప్రయివేట్ పాఠశాలలు ఎక్కువైన ఈ రోజులలో నరసరావుపేట రూరల్ మండలంలో శంకరభారతీపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా సవాలు విసురుతుందని స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శంకరభారతీపురం స్కూల్లో కళావేధిక, శంకుస్థాపన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఉన్న పెద్ద సంపద యువత అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర కల్చరల్ యాక్టివేట్‌పై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్న వారితో ఎప్పటికప్పుడు పాఠశాల అభివృద్ధిపై మెసేజ్‌లు పెట్టి పాఠశాల అభివృద్ధిలో వారిని భాగస్వామ్యులుగా చేయాలన్నారు. గతంలో శంకరభారతీపురం స్కూల్లో చదివిన విద్యార్థుల సహాయంతో పాఠశాలలో తరగతిగదులు, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. మరింత మంది విద్యార్థులను ఇందులో భాగస్వామ్యం చేయడం వల్ల పాఠశాల మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూరు శాతం హాజరు ఉన్న ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొమ్మాలపాటి ప్రభాకర్, మండల టిడిపి నాయకులు పెద్దిరెడ్డి, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ కార్యవర్గ నియామకం

వినుకొండ రూరల్ : నియోజకవర్గ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం స్థానిక తేజా స్టూడియోలో బుధవారం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పులిపాక నాగమల్లేశ్వరరావు, ట్రెజరర్‌గా ఎస్‌కె. సిరాజ్, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకట్రావు, బి.హనుమంతురావు, లాల్ హుస్సేన్, సుబ్బారెడ్డి, ఉపకార్యదర్శులుగా జి. మల్లిఖార్జునరావు, జి.రాజేష్, అంకాలు, సిహెచ్. అంజి, పవన్, ఉపకోశాధికారిగా జి.శ్రీనివాసరావులను నియమించారు. బ్రహ్మం మాట్లాడుతూ 10న నియోజకవర్గ ఫొటో గ్రాఫర్లకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో తేజా సుబ్బారావు, లెనిన్, శ్యామ్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జన్మభూమి : కోడెల

ప్రజాశక్తి - రొంపిచర్ల

ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని అలవాల, వీరాటం, తుంగపాడు గ్రామాల్లో బుధవారం 5వ విడుత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వీరాటం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన కోడెలకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తుంగబాడు గ్రామంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మహ్మద్ షరీఫ్ లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. గ్రామంలో విద్యుత్ తీగలు కిందకు జారి పశువులు ప్రాణాలు కోల్పోవుతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నరసరావుపేట రూరల్ : రూరల్ మండలం లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సభాపతి కోడెల శివప్రసాదరావు పాల్గొన్నారు. ముందుగా చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుక, కొత్త రేషన్ కార్డులు, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, పశువులకు వ్యాక్సిన్లు, గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు చేయించారు.

నరసరావుపేట : చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం లక్ష్యంతో పనిచేస్తున్నారని నూజివీడు ఎమ్మెల్సీ షరీఫ్ అన్నారు. పట్టణంలోని 3,4,5,6,7,8 వార్డుల జన్మభూమి కార్యక్రమం రాజా కాశయ్య పెట్రోల్ బంక్, మున్సిపల్ యుపి స్కూల్లో జరిగాయి. ప్రజలు రేషన్ కార్డులు, పింఛన్లు తదితరాలకు దరఖాస్తులను పెట్టుకున్నారు.



మాట్లాడుతున్న కోడెల శివప్రసాద్‌రావు

వినుకొండ : జన్మభూమి సభల్లో ప్రజలనుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించాలని, అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. పట్టణంలోని 4వ వార్డులో మున్సిపల్ చైర్మన్ షమీరాఖానం అధ్యక్షతన సభ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారికి పెన్షన్లు అందజేయాలనే లక్ష్యంతో సిఎం రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షలు విడుదల చేశారని, నియోజకవర్గంలో 2వేల పెన్షన్లు ఇవ్వనున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంజలీదేవి, పివీ సురేష్‌బాబు, షమీమ్, కమిషనర్ డి.రవీంద్ర, డాక్టర్ సుష్మా, ఇబ్రహీమ్ , ఏఈ హేమేశ్వర్ కుమార్, సిడిపివో అనసూయ, హౌసింగ్ డీఈ వెంకట్రావ్ వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



వాగ్వాదానికి దిగుతున్న గ్రామస్తులు

పథకాలు పక్కదారి

ఊడిచర్ల సభలో గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి - ఈపూరు

మండలంలోని అగ్నిగుండాల, ఊడిజర్ల గ్రామాలలో రెండవరోజు జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు, ఫించన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. అయితే ఊడిజర్ల గ్రామంలో జరిగిన సంక్షేమ పథకాల అవినీతిపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఒక ఇంటిలో ముగ్గురి పేర్లతో మరుగుదొడ్డి బిల్లులు పొందారన్నారు. అలాగే ఒకే ఇంటిలో భార్య,భర్త పేరుతో బిల్లులు మంజూరయ్యాయని, మరుగుదొడ్డి బిల్లుల్లో లక్షల్లో అవినీతి జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు ఫించన్లు అందలేదన్నారు. అయితే ఒకానొక సందరరేలో గ్రామస్తులకు, అధికారులకు వాగ్వాదం జరిగింది. పోలీసుల చొరవతో వివాదం సద్దుమణగటంతో సభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకధికారిని సుభాషిణి, సర్పంచ్ పుట్టా పేరమ్మ, కె వెంకటరమణ,ఎంపీపీ రాపర్ల రామంజమ్మ, జెడ్పీటిసి కన్నయ్య,తహసీల్దార్ టి ప్రశాంతి పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఐద్వా నివాళి



సత్తెనపల్లిలో సావిత్రి బాయి చిత్రపటానికి నివాళులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్త్రీవిద్య కోసం మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే పాటుపడ్డారని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ అన్నారు. ఈమేరకు బుధవారం స్థానిక పుతుంబాక భవన్‌లో సావిత్రిభాయి పూలే జయంతి సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసభకు ఐద్వా పట్టణ అధ్యక్షులు ధరణికోట విమల అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఉమశ్రీ మాట్లాడుతూ సావిత్రిభాయికి తన భర్త జ్యోతిరావుపూలే చదువునేర్పి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా చేశారని అన్నారు. షేక్ ఆయేషా, ఎం.రాజ్యలక్ష్మీ, ఎ.కుమారి పాల్గొన్నారు.

అచ్చంపేట : సావిత్రిభాయిపూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.నాగ కుసుమ కుమారి డిమాండ్ చేశారు. అచ్చంపేటలోని జడ్‌పిపిహెచ్ పాఠశాలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు యుటిఎఫ్ మండల నాయకురాలు విజయ కమల అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎస్టీఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎం యు లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ నాయ కులు రాజశేఖర్, వినీల, జడ్‌పిపిహెచ్ పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి రూరల్ : సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సత్తెనపల్లి బిసి వెల్‌ఫేర్ అధికారి సుబ్రమణ్యం అన్నారు. పట్టణంలోని బిసి బాలికల వసతిగృహంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు నిర్వహించారు. బిసి ఐక్యవేదిక నాయకులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులచే కేక్ కట్ చేయించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అచ్చంపేటలో సావిత్రి బాయి చిత్రపటానికి నివాళులు

మాచర్ల : సావిత్రి పూలే వేడుకలు అచ్చంపేటలో నిర్వహించారు. స్థానిక బిసి సంఘం నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమరావతి : సావిత్రిభాయి పూలే 187వ జయంతి సందర్భంగా మండలపరిధిలోని పొందుగుల ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.

జిల్లా కేంద్రంగా పల్నాడు : ఎమ్మెల్సీ డొక్కా

ప్రజాశక్తి - దుర్గి

రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో కొత్త జిల్లాల అవకాశం వస్తే పల్నాడును జిల్లా కేంద్రంగా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంఎల్‌సి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. రెండేళ్ళలో త్వరలో పల్నాడులో మూడు పంటలు పండే విధంగా కార్యరూపం దాల్చునున్నట్లు తెలిపారు. అనంతరం రెవిన్యూ అధికారులు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను డొక్కా అందజేశారు. ముందుగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు తమకు సొంత భవనాలు కలగా మారిందని రూ. కోటి తో ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మాణాలు చేయటంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. నిరుపయోగంగా ఉన్న కళాశాల భవనాలను పరిశీలించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేసేలా కృషి చేస్తానని డొక్కా తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పిడి పులి శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి ఏసురత్నం పాల్గొన్నారు.

పిడుగురాళ్ళ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమం నందు అధికారులు జిల్లా పరిషత్ పాఠశాల్లో విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ భవనాశి హైమావతి హాజరైయ్యారు. అనంతరం పిడుగురాళ్ళ నలంద జూనియర్ కాలేజి విద్యార్థులకు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించగా నలంద విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. గెలిచిన విద్యార్థులకు జన్మభూమి కార్యక్రమం అనంతరం బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాసు శివరామి రెడ్డి,హెచ్.యం కె.రామతులసమ్మ, మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు హనుమంతురావు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

క్రోసూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. క్రోసూరు మండలంలోని హసాన్‌బాద్, దొడ్లేరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దొడ్లేరులో 339, హసానబాద్ నుంచి 96 అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఒ అనురాధ అన్నారు.

అమరావతి : పెదమద్దూరు, ఎండ్రాయి గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, గృహ మంజూరు పత్రాలను, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు, డ్వాక్రా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి రామ్‌ప్రసాద్, తహశీల్దార్ భాస్కరరావు పాల్గొన్నారు.

బెల్లంకొండ : మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెంలో బుధవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్దిదారులకు 40రేషన్‌కార్డులు, పెన్షన్ కార్డులు 25, జలసిరి 48 అనుమతి పత్రాలు అందజేశారు. మన్నెసుల్తాన్‌పాలెంలో ఆరోగ్యం ఆనందం కార్యక్రమం నిర్వహంచారు. 100మంది రోగులకు పరీక్షలు జరిపి వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు.

రాజుపాలెం : మండలంలోని రెడ్డిగూడెం, నెమలిపురి గ్రామాల్లో కార్యక్రమం జరిగింది. తహశీల్దార్ కె.నగేష్ బృందం రెడ్డిగూడెంలో సభ నిర్వహించారు. ఈసభలో ఇళ్లస్థలాలు, పింఛన్లు, గృహనిర్మాణాల కోసం మొత్తం 141 దరఖాస్తులను ప్రజలు అందజేశారు. నెమలిపురిలో ఎంపిడిఒ రాజేష్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈసభలో 59 అర్జీలు అందినట్లు ఎంపిడిఒ తెలిపారు.

పెదకూరపాడు : మండలంలోని పరస, తాళ్లూరు గ్రామాలలో జన్మభూమి మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. వివిధ ప్రభుత్వపథకాలను, పింఛన్లు, సాధించిన ప్రగతిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవకాశాలను అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి తహశీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాచర్ల : పట్టణంలోని 4,5,6వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజల నుంచి స్పందన అంతంతమాత్రంగా ఉంది. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల్లో 4,5,6 వార్డుల్లో సభ నిర్వహించారు. ప్రజల నుంచి స్పందన అంతంతమాత్రంగా ఉండడంతో పాఠశాల విద్యార్థులను కూర్చొబెట్టారు. మధ్యాహ్న భోజన సమయానికి పాఠశాల విద్యార్థులు వెళ్లిపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. కార్యక్రమంలో చైర్‌పర్సన్ నెల్లూరు మంగమ్మ, కమిషనర్ గిరికుమార్ పాల్గొన్నారు.

సత్తెనపల్లి టౌన్ : స్థానిక 22 వ వార్డులో నిర్వహించిన కార్యక్రమానికి స్పీకర్ కోడెల హాజరై మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, డ్రెయినేజీ నిర్మాణం ఇతర సమస్యలపై అర్జీలు అందజేశారు. 2వ వార్డులో సభకు కౌన్సెలర్ పున్నయ్యనాయక్ అధ్యక్షత వహించగా 12 వవార్డు కౌన్సెలర్ సరికొండ వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాసరావు, 22 వవార్డు కౌన్సెలర్ షేక్ ఫాతిమా బేగం, సిపిఒ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంవత్సరం గడిచినా బిల్లుల్లేవ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఇంకుడుగుంతలు బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని పాకాలపాడు గ్రామంలో జరిగిన జన్మభూమిలో గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. గ్రామంలోని కొంతమంది ఇంకుడుగుంతలు తీసుకుని సంవత్సరం కావస్తున్నా ఇంత వరకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని అధికారులను నిలదీశారు. అధికార పార్టీ నాయకులు బిల్లులు చెల్లించకుండా సొంతానికి వాడుకు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దార్ పి శంకర్‌బా బు మాట్లాడుతూ ఇంకుడుగుంతలు తీసుకున్న వారికి త్వరలోనే బిల్లులు చెల్లించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

పింఛను అడిగితే బయటకు నెట్టారు

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలోని గుళ్లపల్లి, బాలాజినగర్ తండా, నర్సింగపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామానికి చెందిన కంటి అమీనా పింఛన్‌కోసం దరఖాస్తు చేసుకోగా బయటకు నెట్టివేశారని ఆమె తెలిపారు. వ్యవసాయశాఖ, కార్మికశాఖ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో స్పీకర్ కోడెలకు అందజేసిన దరఖాస్తులకే ఇప్పటికీ జవాబులు ఇవ్వకుండా చెత్తబుట్టలో వేశారని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆషారాణి, తహశీల్దార్ లీలా సంజీవకుమారి, ఎండిఒ ఎ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామసభల్లోనే ధ్రువీకరణపత్రాలివ్వాలి : సిపిఎం

అచ్చంపేట : జన్మభూమి గ్రామసభలో సంక్షేమ పథకాలు మంజూరైన లబ్ధిదారులకు గ్రామసభల్లోనే ధ్రువీకరణపత్రాలు అందజేయాలని సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం అచ్చంపేటలోని రాజీవ్‌నగర్ కాలనీ వద్ద సిపిఎం నాయకులు హనుమంతరావు నివాసంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వకుండా కేవలం గ్రామసభలు నిర్వహించడంపై వారు విమర్శలు చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులు పేర్లు కూడా ప్రకటించకపోవడం దారుణమన్నారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు సంక్షేమపథకాలు ఇవ్వాలంటూ ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ సీనియర్‌జట్ల ఎంపిక

ప్రజాశక్తి-అమరావతి

ఈనెల 17 నుండి 19వరకు కాకినాడలో రాష్ట్రస్థాయి బేస్‌బాల్ సీనియర్‌జట్ల ఎంపిక బుధవారం అమరావతి ఎస్ఆర్‌కె స్కూల్‌లో నిర్వహించారు. జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందమంది బాలురు, 70 మంది బాలికలు ఈఎంపిక ప్రకియలో పాల్గొన్నారు. వీరిలో 20 మంది బాలికలు, 16 మంది బాలురును రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరిని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనన్నుట్లు బేస్‌బాల్ అసోసియేషన్ ప్రసిడెంట్ బి సజ్జనరావు తెలిపారు. ఈఎంపిక కార్యక్రమంలో పిఇటిలు అనురాధ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రావెల్ కోసం పరిశీలన

ప్రజాశక్తి-అమరావతి

మండలపరిధిలోని ఎండ్రాయి, కర్లపూడి గ్రామాలను ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను సిఆర్‌డిఎ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ బుధవారం పరిశీలించారు. ఈరెండు గ్రామాల్లో ఉన్న కొండ సమీపంలో గల ప్రభుత్వ భూముల్లో గ్రావెల్ ఉండడంతో రాజధాని అవసరాల నిమిత్తం వీటిని పరిశీలించారు. సుమారు 750 ఎకరాల్లో గ్రావెల్ ఉన్నట్లు రెవెన్యూ అధికారులు కమిషనర్‌కు తెలిపారు. ఈభూముల్లో మ్యాప్‌ను పరిశీలించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ షణ్ముకరావు, సిఆర్‌డిఎ డైరెక్టర్ చెన్నకేశవులు, తహశీల్దార్ పి.భాస్కరరావు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-మాచర్ల

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లే ఈఏడాది కూడా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు బుధవారం తెలిపారు. కాలపరిమితి 45 నిముషాలు మాత్రమేనని, పోటీ సమయంలో సహాకుల అనుమతించబడవని, ఎవరి ముగ్గు వారే తెచ్చుకోవాలని అన్నారు. పోలేరమ్మ గుడిసమీపంలో ఈపోటీలు జరగనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.2 వేలు విలువగల పట్టుచీర, రెండవ బహుమతి రూ.1500 విలువచేసే చీర, మూడవ బహుమతి రూ.వెయ్యి విలువగల చీర, ప్రత్యేకబహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

ప్రజలను మభ్య పెట్టేందుకే జన్మభూమి : వైసిపి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను మభ్యపెట్టేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తుందని వైసిపి నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు అంబటి రాంబాబు విమర్శించారు. మండలంలోని గర్నెపూడిలో ఆపార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈసందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రచ్చబండ కార్యక్రమంలో గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తం, మండల యూత్ కన్వీనర్ కళ్లం భాస్కరరెడ్డి, ఎంపిటిసి కాశిమాల ఓబయ్య, సర్పంచ్ బోగాల బాపిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు కట్టా సాంబయ్య పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అంబటి రాంబాబు

మోటారు వాహనాల చట్ట సవరణను వ్యతిరేకిస్తూ నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

గుంటూరు : ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్రాడీపేట 2/7లోని సిఐటియు కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత పేరుతో మోటార్ వాహనాల చట్టంలో సవరణల పేరుతో 5వ తేదీన రాజ్యసభలో బిల్లు ప్రవేశ పెట్టబోతుందని, ఆ బిల్లును వ్యతిరేకిస్తూ ఐదో తేదీన అన్ని డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. చిన్న చిన్న పొరపాట్లకు కూడా భారీ మొత్తంలో జరిమానాలు, జైలు శిక్షలు, బండి పర్మెంట్, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం వంటి అనేకమైన డ్రైవర్లకు ఇబ్బందికరమైన అంశాలను ఆ బిల్లులో పొందుపరిచారని వివరించారు. ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని ఐదో తేదీన నిరసన కార్యక్రమాల్లో రవాణా వాహనాల డ్రైవర్లు, కార్మికులు అందరూ పాల్గొనాలని కోరారు.



అంధ విద్యార్థులతో సూపరింటెండెంట్ రాజునాయుడు

జీజీహెచ్‌లో అంధ విద్యార్థుల రక్తదానం

గుంటూరు అర్బన్ : గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో షిరిడి సాయి దీనజన సేవాసమితి పాఠశాల అంధవిద్యార్థులు బుధవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పబ్బరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లూయీబ్రెయిలి 207వ జయంతోత్సవాల సందర్భంగా జనవరి 1 నుంచి 7వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు రూపొందించినట్లు, ఆ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రపంచంలోని కోట్లాది మంది అంధులు చక్కగా చదువుకుని అందరితోపాటు గౌరవప్రదంగా ఎదగటానికి ఆరుచుక్కల లిపిని కనిపెట్టిన మహనుభావుడు లూయీబ్రెయిలి అని కొనియాడారు. వారం రోజు పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో నూతనుత్తేజం కలిగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజునాయుడు, పాఠశాల కార్యవర్గ సభ్యులు రంగారావు, పరమహంస తదితరులు పాల్గొన్నారు.

29న గిరిజన మహా శంఖారావం

ప్రజాశక్తి-గుంటూరు

బిసి-ఎ జాబితాలోని బోయలను ఎస్టీల్లో చేరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతూ గుంటూరు ఆంధ్రా క్రైస్తవ కళాశాల ఎదురుగా ఉన్న ఉల్ఫ్‌హాల్ గ్రౌండ్స్‌లో ఈనెల 29వ తేదీన గిరిజన మహాశంఖారావం నిర్వహిస్తున్నట్లు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎస్టీ వెల్ఫేర్ కార్యాలయం వద్ద శంఖారావం కరపత్రాలను గిరిజన సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ప్రభుత్వం స్వార్థంతో, ఓట్ల కోసం గిరిజనులకు అన్యాయం చేసే నిర్ణయం తీసుకుందన్నారు. బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చటానికి ఎలాంటి ప్రాతిపదికా లేదని చెప్పారు. గిరిజన ప్రజలు, విద్యార్థులు, భవిష్యత్ తరాల హక్కుల రక్షణకు శంఖారావానికి వేలాదిగా తరలి రావాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎం.శివానాయక్, విష్ణునాయక్, కె.వెంకటేశ్వర్లు, వెంకట్రావ్ నాయక్, మణి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ -100కు 1810 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

ఏదైనా ఆపద వచ్చినా, ఏమైనా సంఘటనలు జరిగినా పోలీసు వారికి తెలియపరచాలని, అవసరమైతే డయల్-100ను వినియోగించుకోవాలని అర్బన్ ఎస్పీ సి.హెచ్.విజయరావు బుధవారం తెలిపారు. డిసెంబర్‌లో అర్బన్ పరిధిలో డయల్-100కు 722 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో రోడ్డు ప్రమాదాలపై 249, కొట్లాటకు సంబంధించి 95, ఆస్తికి సంబంధించి 30, ఆత్మహత్యలు 34, గందరగోళములు, బెదిరింపులు, మహిళలపై వేధింపులు 314 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో 59 కేసులు రిజిష్టర్ చేసినట్టు తెలిపారు.

రూరల్ పరిధిలో : డిసెంబరు నెలలో గుంటూరు రూరల్ పరిధిలో డయల్ యువర్-100కు 1088 ఫిర్యాదులు వచ్చాయని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు తెలిపారు. వాటిలో భౌతిక దాడులకు సంబంధించి 174, మహిళలపై వేధింపులు 75, ప్రమాదాలు 487, ఆస్తి సంబంధించినవి 27, పబ్లిక్ ప్రాంతాల్లో బెదిరింపులు 3, ఆత్మహత్యలు 15, ఇతరాత్ర నేరాలకు సంబంధించి 307 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో 53 కేసులను రిజిష్టర్ చేసినట్లు తెలిపారు.

వివిఐటిలో స్మార్ట్ ఐడియా బూట్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

వివిఐటిలో బుధవారం ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, అమెరికా బోస్టన్‌కు చెందిన నార్త్ ఈస్ట్ యూనివర్సిటీల సంయుక్త సహకారంతో స్మార్ట్ ఐడియా కంటెస్ట్‌ను బుధవారం నిర్వహించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో కోస్తా ప్రాంతానికి ఇక్కడ నిర్వహించిన పోటీల్లో 50 కళాశాలలకు చెందిన 287 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వినూత్న ఆలోచనలను జనవరి 5వ తేదీ వరకూ స్వీకరిస్తారని, ఈ ప్రాంతీయ పోటీల్లో ఉత్తమ ప్రాజెక్టులను జనవరి 10న తిరుపతి వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజిలో జరిగే స్మార్ట్ ఐడియా పిచ్‌కు ఎంపిక చేయటం జరుగుతుందని, అక్కడ విజేతలకు రూ.5లక్షల బహుమతి ఉంటుందని విద్యాసాగర్ చెప్పారు. వివిఐటిలో నిర్వహించిన కార్యక్రమంలో స్మార్ట్ ఐడియా బూట్ క్యాంప్ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ఎంట్రపెన్యూర్‌షిప్ సలహాదారు కృష్ణ నంగేగడ్డ తిరుపతి నుండి ఆన్‌లైన్‌లో విద్యార్థులతో మాట్లాడారు. భారతీయ విద్యార్థులు వ్యవస్థాపక సామర్థ్యం కలిగి ఉన్నారని, వారికి తగుశిక్షణ ఇవ్వటం ద్వారా విజయవంతమైన ఎంట్రపెన్యూర్స్‌గా తీర్చిదిద్దవచ్చన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, స్మార్ట్ ఐడియా కంటెస్ట్ కోఆర్డినేటర్ కెవిఎస్ సోముశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న పంకజ్ దివాజ్

మలినేనిలో బ్లాక్‌చెయిన్ వర్క్‌షాప్

కార్పొరేషన్ : నేటి ఇంజినీరింగ్ విద్య పారిశ్రామిక సంస్థలకు అనుగుణంగా మార్చాలనే సంకల్పంతో నూతన సాంకేతికతను విద్యార్థులకు అందివ్వాలని ఐడియా ల్యాబ్స్ సీఈఓ పంకజ్ దివాన్ తెలిపారు. బుధవారం పుల్లడిగుంటలోని మలినేని కళాశాలలో జరిగిన వర్క్‌షాప్‌లో పంకజ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని నేర్చుకుంటేనే నేటి పోటీ యుగంలో నిలదొక్కుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ మలినేని పెరుమాళ్ళు, డైరెక్టర్ డాక్టర్ పి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జెట్టి అప్పారావు పాల్గొన్నారు.

8న పోస్టల్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

గుంటూరు : తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీలను సేకరించు ఏజెంట్లను ఎంపిక చేసేందుకు 8వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరు, చంద్రమౌళీనగర్‌లోని పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు సూపరింటెం డెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆఫీసెస్ డి.సత్యన్నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెంట్లకు వారు సేకరించిన పాలసీలపై ఆకర్షణీయమైన కమిషన్ చెల్లిస్తామన్నారు. అభ్యర్థులు 5 వేల జనాభా వరకూ ఉన్న గ్రామాల్లో 10వ తరగతి, ఐదువేలు పైబడిన గ్రామాల్లో 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. స్థానికంగా బాగా పరిచయాలు కలిగిన వారు, ఇన్సూరెన్స్ గురించి తెలిసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు 19 ఏళ్ల నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇంటర్వ్యూ బయోడేటా, సంబంధిత, ఎస్ఎస్‌సి, ఇంటర్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు(ఐదు)తో హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు రూ.250లు లైసెన్స్ రుసుం కింద జమ చేయాల్సి ఉంటుందని, ఇతర వివరాలకు 0863-2255988, 9490711029 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జన్మభూమి సభల్లో దరఖాస్తుల విక్రయం

ఒక్కో దరఖాస్తుకు రూ.20 వసూలు చేస్తున్న ప్రయివేటు వ్యక్తులు

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహకల్ప కోసం, ఇతరాత్ర ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలంటే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమావేశానికి ఒక గంట ముందుగా వచ్చి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉండగా సమావేశం ప్రారంభమైనా సిబ్బంది రాకపోవటంతో కొందరు ప్రయివేటు వ్యక్తులు దరఖాస్తులు రూ.10 చొప్పున విక్రయించి పూర్తి చేసినందుకు రూ.10లు వసూలు చేస్తున్న వైనం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. కనీసం అధికారులకు కనబడుతున్నా వారిని వారించే ప్రయత్నం చేయకపోవటంతో దరఖాస్తులు చేసుకోవటానికి వచ్చే వారికి పెద్దఎత్తున దరఖాస్తులు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. బుధవారం తూర్పు నియోజకవర్గంలోని రెండో డివిజన్ వెంకట్రావుపేటలో జరిగిన జన్మభూమి సభ నిర్వహించారు. ఉదయం 10గంటలకు ప్రారంభించాల్సి ఉండగా, అధికారులు మాత్రం నాయకుల కోసం వేచి చూచి ఎవరూ రాకపోవటంతో 11 గంటలకు ప్రారంభించారు. దీంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురయ్యారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ ఇప్పటికి ఐదు సార్లు జన్మభూమి సభలు జరిగినా అర్హులకున్యాయం జరగటం లేదని అనడంతో అక్కడున్న టిడిపి మహిళలు కొందరు వాగ్వివాదానికి దిగారు. దీంతో కొంత సేపు వాగ్వివాదాలు, తోపులాటలు జరిగాయి. అనంతరం పోలీసులు సహకారంతో గొడవ సద్దుమణగటంతో అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. అదే విధంగా తూర్పులోనే 13, 14 డివిజన్లలో జరిగిన జన్మభూమి సభకు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున వచ్చారు. ఎమ్మెల్సీ రామకృష్ణ, మైనార్టీ చైర్మన్ హిదాయత్, మాజీ ఎమ్మెల్సీ జానీ, జెడ్ చైర్‌పర్సన్ జానీమూన్, టిడిపి అర్బన్ అధ్యక్షుడు చందు సాంబశివరావు, తూర్పు ఇన్‌ఛార్జి మద్దాళి గిరిధర్, మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించి లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు.



వెంకట్రావుపేటలో ఖాళీగా దర్శనమిస్తున్న కౌంటర్లు

అర్హులకు సంక్షేమ పథకాలు

కలెక్టర్ కోన శశిధర్

ప్రజాశక్తి-కార్పొరేషన్

అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలని, అందుకు అన్ని విభాగాల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. స్థానిక పలకలూరురోడ్ 33వ డివిజన్‌లో జరిగిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా మార్చడమే ప్రధాన లక్ష్యమన్నారు. అన్ని వార్డులు, ప్రాంతాలు సమానంగా అభివృద్ధి అవ్వాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని చేపడుతుందని వివరించారు. 15 అంశాలతో ప్రభుత్వం కుటుంబ వికాసం, 10 అంశాలతో సమాజ వికాసం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని 24 అర్బన్ హెల్త్ సెంటర్లను ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలుగా మార్చడమే కాకుండా, ప్రతి కేంద్రంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. గుంటూరు నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులను ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ పేదల ఉన్నతికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశించినట్లు అన్ని వర్గాల సమానత్వానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పాటుపడుతుందని తెలిపారు కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారి గోపాల కృష్ణ త్రివేది, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కృష్ణచైతన్య, జిఎంసి కమిషనర్ చల్లా అనురాధ, నోడల్ ఆఫీసర్ ఎస్.చక్రపాణి పాల్గొన్నారు. సంపత్‌నగర్ శివాలయం వద్ద ప్రత్యేక అధికారి డి.మరియన్న ఆధ్వర్యంలో, యం.మరియదాసు ఆధ్వర్యంలో తుఫాన్‌నగర్‌లో జన్మభూమి సభలు జరిగాయి.



మాట్లాడుతున్న కలెక్టర్ కోన శశిధర్

నేటి జన్మభూమి షెడ్యూల్

పశ్చిమ నియోజకవర్గంలో 24వార్డు నగరంపాలెం కెకెఆర్ ఫంక్షన్ ప్లాజా వద్ద, 22 వార్డు ఆర్.అగ్రహారం వినాయకుని గుడి వద్ద, 34 వార్డు నేతాజి నగర్‌లలో జరుగుతుంది. తూర్పు నియోజకవర్గంలో 3 వార్డులో రెడ్ల బజారు శ్మశానం రోడ్‌లో, 16 వార్డులో ఐపిడి కాలని అర్బన్ హెల్త్ సెంటర్‌లో, 55 వార్డు అంకిరెడ్డి పాలెం, మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆయా నోడల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో జరుగుతుంది.

పారదర్శకంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక



ఆన్‌లైన్ డ్రా ప్రారంభిస్తున్న కలెక్టర్ కోన శశిధర్

ఆన్‌లైన్ డ్రా కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ కోన శశిధర్

ప్రజాశక్తి-గుంటూరు

అవినీతికి తావు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో 22 గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక కోసం ఆన్‌లైన్ డ్రాలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హెచ్‌పి గ్యాస్‌లకు సంబంధించిన డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక ప్రక్రియ ఆన్‌లైన్ డ్రా ద్వారా చేపట్టటం అభినందనీయమన్నారు. ఈ ప్రక్రియ కోసం ఎంఎస్‌టిసి వారు సాఫ్ట్‌వేర్ రూపొందించటం జరిగిందన్నారు. ఎలాంటి అనుమానాలు, అపోహలకూ తావివ్వకుండా, కలెక్టరేట్‌లోని ఇంటర్‌నెట్ ద్వారా ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. ఇక్కడ ఎంపిక పూర్తయినప్పటికీ, ఇది పూర్తి స్థాయి ఎంపిక కాదని, తనిఖీ బృందానికి గ్యాస్ ఏజెన్సీ నిర్వహణకు తగిన స్థలాన్ని చూపగలిగితేనే అంతిమంగా ఎంపికైనట్లని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో గ్యాస్ సిలిండర్ కోసం 20 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేదని, నేడు ప్రజలకు మరింతగా గ్యాస్‌ను అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు మరిన్ని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లను మారుమూల ప్రాంతాల్లో సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిజిఎం మీరానాయర్ ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్స్ షిప్ కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా ప్రక్రియను పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం కృష్ణా జిల్లా ఊటుకూరు కేంద్రానికి సంబంధించిన ఆన్‌లైన్ డ్రాను కలెక్టర్ ప్రారంభించి, డిస్ట్రిబ్యూటర్‌ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జెసి కృతికా శుక్ల, హెచ్‌పిసిఎల్ డిజిఎం ఖాద్రి, జిల్లా పౌరసరఫరాల అధికారి చిట్టిబాబు, ఐఒసి, భారత్ పెట్రోలియం, హెచ్‌పి గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

పేదల కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

రెడ్డిపాలెంలో పేదలు నివసించే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ కోరారు. బుధవారం రెడ్డిపాలెంలో నిర్వహించిన జన్మభూమిలో అధికారులకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నళినీకాంత్ మాట్లాడుతూ రెడ్డిపాలెంలోని ప్రగతినగర్, మధర్‌థెరిస్సా కాలనీ, హిమని నగర్, ఆంజనేయ కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు వేసినా ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. యుజిడి పనుల కోసం రోడ్లు తవ్విన తర్వాత వాటిని సక్రమంగా పూడ్చకపోవటంతో అధ్వాన్నంగా తయారయ్యాయని, పాదచారులు, వాహనదారులు ఆయా రోడ్లలో ప్రయాణించటానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెడ్డిపాలెం జిఎంసిలో విలీనమై ఐదేళ్లయినా కనీస సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు. రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో సుమారు వెయ్యి కుటుంబాలు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో ప్రగతినగర్ శాఖ సిపిఎం కార్యదర్శి బి.ముత్యాలరావు, నాయకులు నాగేశ్వరరావు, చెంచయ్య, మరియదాసు, తదితరులున్నారు.

11వ తేదీలోగా వృద్ధ కళాకారులు లైఫ్ సర్టిఫికెట్లు అందచేయాలి

గుంటూరు : జిల్లాలో వృద్ధ కళాకారుల పింఛన్ పొందుతున్న వారు 2017-18 సంవత్సరంలో పెన్షన్ రెన్యువల్ కోసం లైఫ్ సర్టిఫికెట్లను ఈ నెల 11 వ తేదీలోగా అందజేయాలని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు పి. నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ ప్రసన్న యశస్వి

సమాజానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే

గుంటూరు : సమాజానికి, ప్రత్యేకించి మహిళలకు సావిత్రిభాయి పూలే స్ఫూర్తి ప్రదాత అని డాక్టర్ ప్రసన్న యశస్వి తెలిపారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మీ అధ్యక్షత వహించగా, డాక్టర్ ప్రసన్న యశస్వి మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితమైన రోజుల్లో మహిళలకు విద్యను అందించిన సాహసోపేతమైన చర్య సావిత్రిబాయి ధైర్య సాహసాలకు నిదర్శనమన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెయస్ లక్ష్మణరావు మాట్లాడుతూ చరిత్ర ఎన్నడూ శ్రమజీవులదేనని, శూద్రులకు చదువును దూరం చేసిన సమాజాన్ని ప్రశ్నించి, వారికి విద్యనందించటానికి తీవ్ర కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి ఉపాధ్యాయులకు ఆదర్శమని పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ పద్మావతి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి చదువు కీలకమని భావించి, మహిళలకు విద్యనందించటానికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న ధీరనిత సావిత్రిబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎల్‌ఐసి డివిజన్ మహిళా కన్వీనర్ కెవి స్వరూపరాణి, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.పుష్పావతి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, ఎన్‌వి జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాయపడటమూ దేశసేవే

తులసీ సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు

కార్పొరేషన్ : విద్యార్థులకు సాయపడటాన్ని దేశసేవగానే భావిస్తామని తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు అన్నారు. బుధవారం స్థానిక ఆక్సీలియం స్కూల్‌లో నగరంలో ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 450 మంది 10 తరగతి విద్యార్థులకు శ్రీకృష్ణదేవరాయట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, తులసీ సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ ఆక్సీలియం, మాజేటి గురవయ్య హైస్కూల్, హిందూ, పట్టాభిపురం, చిన్మయ, ఓరియంటల్, నాయుడు, శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలల విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలు అందించామన్నారు. వీరికి పబ్లిక్ పరీక్షలకు ముందు మూడు నెలలపాటు ప్రతిరోజు సాయంత్రం అల్పాహారాన్ని అందిస్తామన్నారు. ఆల్ ఇన్ ఒన్‌లు, అల్పాహారం ఖర్చులను తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు తులసీ యోగీష్ చంద్ర, కృష్ణచైతన్యలు అందిస్తున్నారన్నారు. విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తగిన విధంగా ప్రణాళిక తయారు చేసుకొని కష్టపడాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత తమ విద్యకు, భవిష్యత్‌కు పునాదులైన పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి నిర్వహకులు శ్రీనివాసరెడ్డి, మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి ప్రకాష్, అగ్సీలియం స్కూల్ సుపీరియర్ సిస్టర్ రాణి, వివిధ స్కూల్స్ ప్రదానోపాధ్యాయురాలు శ్యామచంద్రిక, శ్రీనివాసరావు, జవిఎస్సార్‌శర్మ, కోటేశ్వరరావు, మురళికృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న రామచంద్రప్రభు

వాణిజ్య పన్నుల వసూలు నిరాశాజనకం

ఉన్నతాధికారుల నుండి ఒత్తిళ్లు

జిఎస్‌టిపై స్పష్టత కోసం వ్యాపారుల పట్టు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ ప్రతినిధి



జిల్లాలో కమర్షియల్ టాక్స్ వసూళ్లు నిరాశజనకంగా ఉంది. రాజధాని జిల్లాలోనే ఈ పరిస్థితిపై ఆ శాఖ ఉన్నతాధికార్లు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు సైతం సీరియస్‌గానే ఉన్నట్లు సమాచారం. జూలై నుంచి పన్నులు చెల్లించకుండా వ్యాపారాలు చేస్తున్నవారిపై ప్రత్యేక దృష్టి సారించి, బకాయిలను రాబట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో పన్నుల కోసం అధికారులు ఒత్తిడి చేస్తుండగా అంత పెద్దమొత్తాలు చెల్లించలేమని, జిఎస్‌టిపై స్పష్టతివ్వాలని వ్యాపారులు పట్టుబడుతున్నారు. గూడ్స్ సర్వీస్ టాక్స్ జూలై లో అమల్లోకి వచ్చిన తరువాత జిల్లాలో పన్ను వసూళ్లు నామమాత్రంగానే ఉన్నాయి. గుంటూరు డివిజన్ పరిధిలో సోమవారం దాకా వసూలైన పన్నుల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. బాపట్ల సర్కిల్‌లో రూ.11.63కోట్లు, ఏలూరు బజాం సర్కిల్‌లో రూ.37.05 కోట్లు, గాంధి చౌక్ సర్కిల్‌లో రూ.15.90కోట్లు, లాలాపేట సర్కిల్‌లో రూ. 22.69కోట్లు, ఎల్‌టియు గుంటూరు సర్కిల్‌లో రూ.153.61కోట్లు, మెయిన్ బజార్ సర్కిల్‌లో రూ.9.77కోట్లు, మంగళగిరి సర్కిల్‌లో రూ.22.20 కోట్లు, మారీస్‌పేట తెనాలి సర్కిల్‌లో రూ. 12.21కోట్లు, పట్నం బజార్ సర్కిల్‌లో రూ. 27.97కోట్లు వసూళ్లయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్లల పరిధిలో పన్నుల వసూళ్లు మందగమనంగానే సాగుతున్నాయి. నరసరావుపేట డివిజన్‌లో రూ. 223.28 కోట్లు, గుంటూరు డివిజన్‌లో సోమవారం దాకా వసూలయ్యాయి.



క్యాలెండర్ ఆవిష్కరణలో నేతాజి, నాగేశ్వరరావు తదితరులు

సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) రూపొందించిన నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను జిల్లా కార్యదర్శి వై.నేతాజి బుధవారం స్థానిక పాతగుంటూరులోని సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. కొత్త సంవత్సరంలోనైనా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మిక హక్కులు హరిస్తున్న తరుణంలో కార్మిక చట్టాల పటిష్ట అమలు బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. అన్ని రంగాల కార్మికులకూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, కె.నాగేశ్వరరావు, నాయకులు షకీల, రమేష్ పాల్గొన్నారు.


క్షతగాత్రుడిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న అర్బన్ ఎస్‌పి విజయరావు

పెదగొట్టిపాడు క్షతగాత్రునికి అర్బన్ ఎస్‌పి పరామర్శ

గుంటూరు అర్బన్ : ప్రతిపాడు మండలం పెదగొట్టిపాడులో మూడు రోజుల క్రితం రెండు సామాజికి తరగతులు మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో గాయపడి గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న జొన్నలగడ్డ ప్రకాష్ అనే క్షతగాత్రుడుని అర్బన్ ఎస్పీ విజయరావు బుధవారం పరామర్శించారు. శరీరంలో ఎక్కడెక్కడ గాయాలైయ్యాయో, ఘర్షణకు తలెత్తిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. మోకాలు వద్ద ఆపరేషన్ చేయాలని, అన్ని పరీక్షలూ నిర్వహించి కొద్దిరోజుల్లో మోకాలు అపరేషన్ చేస్తామని ఆస్పత్రి సూపరిటెండెంట్ రాజు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఒ ఆది నారా యణ, తూర్పు డిఎస్పీ కండె శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన లిఫ్టర్లను అభినందిస్తున్న చైర్మన్ గంజి చిరంజీవి

జాతీయ పోటీల్లో మంగళగిరి లిఫ్టర్లకు పతకాలు

మంగళగిరి : హైదరాబాద్‌లో గత సంవత్సరం డిసెంబర్ 23వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించిన అండర్-17, అండర్-19 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ పోటీల్లో మంగళగిరి ఫిట్‌జోన్ లిఫ్టర్లు రెండు కాంస్య పతకాలు సాధించినట్లుగా గుంటూరు డిస్ట్రిక్ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సందాని తెలిపారు. అండర్ -17 షేక్ సాదియా ఆల్‌మాస్ 52 కేజీల విభాగంలో 297.5కేజీలు బరువు ఎత్తి బంగారుపతకం, స్ట్రాంగ్ గరల్ ఆఫ్ ఇండియా టైటిల్‌ను సాధించారని తెలిపారు. పురుషుల అండర్-17 విభాగంలో పి.భరత్‌కుమార్, 53కేజీల విభాంలో 333 కేజీ బరువుఎత్తి బంగారుపతకం సాధించారని తెలిపారు. పురుషుల అండర్ -19లో గండికోట కృష్ణబాబు(చినకాకాని) 74 కేజీల విభాగంలో 465కేజీల బరువు ఎత్తి కాంస్య పతకం సాధించారు. గండికోట శ్రీహరి చినకాకాని 93కేజీల విభాగంలో 465 కేజీల బరువుఎత్తి కాంస్య పతకాన్ని సాధించారని తెలిపారు. పతకాలు సాధించినవారికి ఇంటర్నేషనల్ పవర్‌లిఫ్టర్ షేక్ సందాని శిక్షణ ఇచ్చారు. కాగా పతకాలు సాధించిన వారిని మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, అండర్ -17 స్కూల్‌గేమ్స్ సెక్రటరీ వైవి.చిరంజీవి, అండర్ -19 స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రటరీ టిటికె.ప్రసాద్, గుంటూరు జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ జి.పుల్లేశ్వరరావులు అభినందించారని సందాని తెలిపారు.

జీజీహెచ్‌లో ప్రక్షాళన దిశగా ఫిజియోథెరపీ విభాగం

'ప్రజాశక్తి' వార్తకు స్పందించిన ఆస్పత్రి అధికారులు

గుంటూరు అర్బన్ : ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందిన తరువాత శరీర భాగాలు యథాస్థితికి వచ్చేందుకు ఫిజియో థెరపీ చికిత్స తోడ్పాటు తుంది. గుంటూరు ప్రభుత్వాసు పత్రిలో ఈ విభాగం అధ్వాన స్థితిలో ఉండటంతో ఎముకలు, కీళ్ల రోగాలతో వచ్చిన రోగులు ఫిజియోథెరపీ చేయించుకోలేని పరిస్థితి వచ్చింది. దీంతో బుధవారం 'ప్రజాశక్తి' ఈ విభాగంపై 'ఫిజియోథెరపీ విభాగం ఉన్నట్టా.. లేనట్టా..?' అను శీర్షిక ఇవ్వటంతో ఆసుపత్రి అధికారులు స్పందించారు. బుధ వారం ఆసుపత్రి సూపరింటెండ్ంట్ రాజు నాయుడు ఈ విభాగంపై సమావేశం ఏర్పాటు చేసి ఫిజియోథెరపీ విభాగం ప్రక్షాళన చేయటానికి చర్యలు తీసుకోనున్నారు. థెరపీ చికిత్సకు కావాల్సిన పరికరాలను త్వరితగతిన ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పరికరాలను తొలగించి నూతన పరికరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా బయట కళాశాలల్లో ఫిజియోథెరపీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రభుత్వాసుపత్రికి తెప్పించి రోగులకు సేవలందించే యోచనలో చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కోర్సులో భాగంగా ప్రాక్టికల్స్ అధ్యాయనంపై విద్యార్థులు శిక్షణ తీసుకోవచ్చని, రోగులకు సేవలందించే విధానంపై వారం రోజుల్లో సీనియర్ ఫిజియోథెరపీ విద్యార్థులను తీసుకు రానున్నట్లు సూపరింటెండ్ంట్ రాజునాయుడు తెలిపారు. సమావేశంలో ఫిజియోథెరపీ వైద్యులు అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే విశేష కృషి

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ప్రజాశక్తి-గుంటూరు

మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీవిద్య, విముక్తి కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. సావిత్రీబాయి పూలే 187వ జయంతి సందర్భంగా శనివారం బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పాశం రామారావు మాట్లాడుతూ మనువాదం తీవ్రంగా అమలైన కాలంలోనే దాడులను ఎదుర్కొంటూ స్త్రీలకు విద్య నేర్పించారని, వితంతు వివాహాలను చేశారని, సమాజంలోని అసమానతలు, అంటరానితనం నిర్మూలించడానికి కృషి చేశారని కొనియాడారు. నేటికీ అసమానతలు, కుల వివక్ష, అంటరానితనం వంటి అనేక సామాజిక రుగ్మతలు కొనసాగటం బాధాకరమన్నారు. మరోవైపు దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత, దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాలు, అభ్యుదయ వాదులపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. పూలే దంపతుల ఆశయాలను కొనసాగించడానికి ప్రస్తుత పరిస్థితుల్లో మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని, మతోన్మాదంపై పోరాటం చేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నగర నాయకురాలు ఎల్.అరుణ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వై.రాధాకృష్ణ, కొండా రామిరెడ్డి, టి.కృష్ణమోహన్, ఈమని అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, ఎన్.కాళిదాసు, వివి.కె సురేష్, చింతల శ్రీను, భగవాన్‌దాస్, మనోజ్ పాల్గొన్నారు.


అరుదైన రికార్డు సొంతం చేసుకున్న

'పండిత రామ్‌ప్రసాద్- అష్ఫాఖుల్లా ఖాన్ గ్రంథం'

ప్రజాశక్తి - తాడేపల్లి


రచయిత సయ్యద్ నశీర్ అహ్మద్

ప్రపంచ సాహిత్య చరిత్రలో, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశంకోసం ఉరికంభాన్ని ఎక్కిన పండిత రామ్‌ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాఖాన్ మధ్య నెలకొన్న స్నేహం, త్యాగశీలత, దేశభక్తిని వివరిస్తూ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించి, ప్రచురించిన పండిత " పండిత రామ్‌ప్రసాద్- అష్ఫాఖుల్లా ఖాన్ గ్రంథం" ప్రపంచ సాహిత్య చరిత్రలో అరుదైన సరికొత్త రికార్డును సృష్టించిందని నశీర్ అహ్మద్ తెలిపారు. 2017 డిసెంబరు 19న దేశంలోని 17 రాష్ట్రాల్లో 158 ప్రాంతాల్లో ఈ గ్రంథం ఆవిష్కృతమై పుస్తకావిష్కరణ చరిత్రలో ఒక అధ్యాయాన్ని నెలకొల్పిందని చెప్పారు. దేశంలోనే కాకుండా కువైట్ దేశంలోకూడా ఈ గ్రంథం ఆవిష్కరణకు నోచుకుందని పేర్కొన్నారు. ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న " పండిత రామ్‌ప్రసాద్- అష్ఫాఖుల్లా ఖాన్ గ్రంథం" ఉర్దూ, తెలుగు, ఆంగ్ల భాషల్లో 20వేల ప్రతులు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 272 ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. మాతృదేశంలో మత సామరస్యం మరింతగా బలోపేతం కావాలని, స్నేహపూర్వక సహజీవనం చేస్తున్న జనసముదాయాలు మరింత సఖ్యతగా పటిష్టపడాలని, భిన్నత్వంలో ఏకత్వం అంతర్గతంగా భారతావనిలో సోదరభావం పూర్తిగా వికసించి బలపడాలని అష్ఫాక్-బిస్మిల్ అందుకోసం కృషిచేశారని తెలిపారు. ఈ గ్రంథాన్ని 2015లో కూడా 3వేల ప్రతులు ప్రచురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో చిరుకానుకగా అంది వ్వడం జరిగిందన్నారు. పండిత రామ్‌ప్రసాద్ బిస్మిల్ -అష్ఫాఖుల్లాఖాన్ గ్రంథం, 2017 డిసెంబరు 19న అలనాటి రికార్డును తిరగరాసిందని చెప్పారు.




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

వివిఐటిలో 'కదిలే కలమున కవిత' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ రచయిత కనగాల జయకుమార్ రచించిన కవితా సంపుటి 'కదిలే కలమున కవిత' పుస్తకావిష్కరణ వివిఐటి ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం నిర్వహించారు. పుస్తకావిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ జయకుమార్ అభ్యుదయ భావాలు కలవాలరని, ఆయన రచనా శైలి అధ్భుతమన్నారు. జయకుమార్ రచనలు సమాజానికి అద్దం పడతాయని పేర్కొన్నారు. రచయిత జయకుమార్ మాట్లాడుతూ కార్యశీలి, సంస్కారి, కష్టజీవి వాసిరెడ్డి విద్యాసాగర్ విద్యాసాగర్‌కు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. రచయితలను, కళాకారుల్ని ప్రోత్సహిస్తున్న విద్యాసాగర్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, రచయితలు డాక్టర్ ఊటుకూరి ప్రసాద్, రవికుమార్, రంగస్థల నటులు తుర్లపాటి రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

సంక్రాంతికి ఆర్‌టిసి అదనపు సర్వీసులు

ఆర్‌టిసి ఆర్ఎం జి.శ్రీహరి

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గుంటూరు ఆర్టీసీ బస్టాండు నుంచి అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ ఆర్.ఎం. జ్ఞానంగారి శ్రీహరి బుధవారం తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో రద్దీ ఉంటుందని, దీనివల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా అదనపు బస్సులు ఏర్పాటు చేసి 3వ తేది నుంచే రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని తెలిపారు. 11, 12 13 తేదీల్లో ప్రయాణికులను బట్టి హైదరాబాదు నుంచి 330 బస్సులు, బెంగుళూరు నుంచి 40, చెన్నై నుంచి 60 బస్సులు గుంటూరు రావటానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 15వ తేదీ రాత్రి నుంచి 16, 17 తేదీల్లో గుంటూరు నుంచి హైదరాబాదుకు 350, బెంగుళూరుకు 45, చెన్నైకు 70, విశాఖపట్నానికి 3, తిరుపతికి 5, నెల్లూరుకు 2, కడపకు 2, కర్నూలుకు 2, నంద్యాలకు 1 చొప్పున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా గుంటూరు నగరంలోని వివిధ ప్రాంతాలైన ఆర్టీసీ ఆధీకృత ఏజెంట్లుద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఎస్‌విఎన్ కాలనీ, గుజ్జనగుండ్ల, శ్యామలానగర్, బృందావన్‌గార్డెన్స్, లక్ష్మీపురం, స్వామిథియేటర్ సెంటర్, కలెక్టర్ కార్యాలయం వద్ద, మార్కెట్ వద్ద, గోరంట్ల, అన్నపూర్ణా నగర్, పాండురంగనగర్, మెడికల్ హాస్టల్, రామాబిల్డింగ్స్, సంగడిగుంట, బీఆర్‌స్టేడియం, ఆటోనగర్, పరమాయకుంట ప్రాంతాల్లో ఏజెంట్ల ద్వారా టిక్కెట్లు పొంద వచ్చన్నారు. ప్రయాణికుల రద్దీను బట్టి గుంటూరు బస్టాండు నుంచి మాచర్లకు, పిడుగురాళ్ల, నర్సరావుపేట, తిరుపతి, ఒంగోలు, శ్రీశైలం, కర్నూలుకు అదనపు సర్వీసులను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఆర్ఎం శ్రీహరి